

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

సమష్టిగా ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి గాడిలో పెట్టేందుకు కలిసి పనిచేద్దాం. రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాలనే సంకల్పం మరింత బలపడింది. కలిసికట్టుగా మనం విజయం సాధిస్తున్నాం. సైకోను ఈ రాష్ట్రం నుంచి తరిమికొడదాం. రాష్ట్రాన్ని కాపాడుకుందాం.

- నారా చంద్రబాబునాయుడు

ఎన్డీఏ కూటమికి లోక్‌సత్తా మద్దతు
- స్వాగతించిన చంద్రబాబు, లోకేష్
6

పెద్దిరెడ్డిది ఒళ్లుబలిసిన అహంకారం
- అచ్చెన్నాయుడు
3

ఎస్సీ, ఎస్టీలే లక్ష్యంగా జగన్ మూక దాడులు: వర్ల
3

# జనానికి దూరమై అక్రమార్కుడైన జగన్



- ప్రజల నమ్మకం ఎప్పుడో కోల్పోయాడు
- వైసీపీ ఎన్నికల కుట్రలను అడ్డుకోవడంలో ప్రజలూ భాగస్వాములు కావాలి
- సీ-విజిల్ యాప్‌తో వైసీపీ అక్రమాలకు చెక్ పెట్టాలి
- ఏప్రిల్ 15 వరకు ఓట్ల నమోదు అవకాశాన్ని యువత వినియోగించుకోవాలి
- ప్రజలకు చంద్రబాబు పిలుపు

- వివరాలు 2 పేజీలో..

## కష్టంలో ఆదుకోవటం మా బాధ్యత

- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ
- రాయచోటిలో 'నిజం గెలవాలి'
- రెండు కుటుంబాలకు భువనమ్మ భరోసా
- రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందజేత



2

66 కౌంట్‌డౌన్ కామెంట్రీ



ఇదిగో అదిగో అంటూ కొద్ది రోజులపాటు మేనిఫెస్టో ప్రకటన మీద హడావుడి చేసిన వైసీపీ -ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. గత మేనిఫెస్టోకు మించి.. అంటూ గొప్పలు చెబుతోంది తప్ప.. ప్రకటించడానికి భయపడుతోంది.

ఫ్యానుపార్టీ మెదళ్లన్ని
చేస్తున్నవి కుట్ర కూర్పి
పాత కొత్త అబద్ధాలు
రాస్తున్నవి రంగరించి!!

కొత్త సీస పాత సార
చందానికి మించదంట!
సదా అదే సంక్షేమము
మానిఫెస్టో రూపమంట!!

బండారం బట్టబయలు
నమ్మరులే జలగన్నా!
చప్పు పుప్పు పథకాలకు
ఆదరణే కరవన్నా!!

మేనిఫెస్టో విడుదలకు
ముహూర్తాలు లేకపోయె.!
ప్రకటించిన డేట్లన్నీ..
మళ్లీ మళ్లీ వాయిదాలె!!

-మహాదేవ

## జగన్ అరాచకపాలనతో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్!



- అభివృద్ధిలో భాగస్వాములైన ఉద్యోగులనూ వేధించారు
- చంద్రబాబుతోనే రాష్ట్ర పునర్నిర్మాణం సాధ్యం
- మేం వచ్చాక ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు
- ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్

4

## వైసీపీ వాలంటీర్లుగా కొందరు ఐపీఎస్‌లు

- తెలంగాణలో మాదిరిగా ఇక్కడా ఫోన్ల ట్యాపింగ్
- ప్రధాని సభలో అలజడి ఐపీఎస్‌ల కుట్రే
- డబ్బు, మద్యం పంపిణీలో కీలకంగా కొందరు అధికారులు
- కళంకిత అధికారులను విధులనుండి తప్పించాలి
- మండిపడ్డ టీడీపీ నేత బొండా

7

## వైసీపీకి గొడ్డలి గుర్తే సరైనది

టీడీపీ నేత నాగుల్‌మీరా ఎద్దేవా

- వివరాలు 7 పేజీలో..

## బొప్పూడి సభలో భద్రతా వైఫల్యానికి పోలీసులదే బాధ్యత: మర్రెడ్డి

- వివరాలు 8 పేజీలో..

అవకాశమీయండి...
## మంగళగిరి రూపురేఖలు మారుస్తా!

బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమంలో యువనేత

4

మంగళగిరిలో చేనేతకు
## పూర్వవైభవం తీసుకొస్తా!

- కొత్త మగ్గాలు, మార్కెట్ సదుపాయం
- చేనేత సొసైటీల ప్రతినిధులతో భేటీలో లోకేష్

5

అవినీతిపరులను అడ్డుకుందాం...
## రాష్ట్రాన్ని కాపాడుకుందాం

- భువనేశ్వరి

2

## సామాజిక న్యాయం గొంతుకోసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి: షరీఫ్

8

ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి రామాంజనేయులుపై
## వైసీపీ మూకల దాడి, కారు ధ్వంసం


7

చైతన్యరథం

# జనానికి దూరమై అక్రమార్కుడైన జగన్

- ప్రజల నమ్మకం ఎప్పుడో కోల్పోయాడు
- వైసీపీ ఎన్నికల కుట్రలను అడ్డుకోవడంలో ప్రజలూ భాగస్వాములు కావాలి
- సీ-విజిల్ యాప్‌తో వైసీపీ అక్రమాలకు చెక్ పెట్టాలి
- ఏప్రిల్ 15 వరకు ఓట్ల నమోదు అవకాశాన్ని యువత వినియోగించుకోవాలి
- ప్రజలకు టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపు

అమరావతి (చైతన్యరథం): అయిదేళ్ల తన పాలనపై సీఎం జగన్‌కు నమ్మకం లేదని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పూర్తిస్థాయిలో జనం నమ్మకం, మద్దతు కోల్పోయిన జగన్... ఎన్నికల్లో అక్రమాలనే చివరి అస్త్రంగా ఎంచుకున్నాడని విమర్శించారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైసీపీని ఇంటికి పంపేందుకు ఇప్పుడు రాష్ట్ర పౌరులు బాధ్యత తీసుకుని ముందడుగు వేయాలని కోరారు. ఎన్నికల నిబంధనలు సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డబ్బు పంపిణీ, ఓటర్లను ప్రలోభ పెట్టడం, ప్రభుత్వ ఉద్యోగులతో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయించడం, ప్రత్యర్థి పార్టీలపై తప్పుడు ప్రచారం చేయడం వంటి వివిధ కోడ్ ఉల్లంఘనలపై సీ-విజిల్ అనే యాప్ ద్వారా ప్రజలే నేరుగా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.



ప్రజలు తమ దృష్టికి వచ్చిన ప్రతి తప్పును సీ-విజిల్ యాప్ ద్వారా అత్యంత సులభంగా ఈసీ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందన్నారు. తద్వారా ప్రజలు కూడా పారదర్శక ఎన్నికల నిర్వహణ కు తమ వంతుగా కృషి చేసినట్లు అవుతుందన్నారు. పౌరులు నేరుగా సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే ఈసీ వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలందరూ వెంటనే ఈ యాప్‌ను ఫోన్‌లో డౌన్ లోడ్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిబంధనల అమలు విషయంలో టెక్నాలజీని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. అధికార పార్టీ అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ఇప్పటికే టీడీపీ, బీజేపీ, జనసేన పోరాటం చేస్తున్నాయని... ఈ పోరాటంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నదే తమ అభిమతమన్నారు. ప్రజల భాగస్వామ్యం ఉంటే ఎన్నికల్లో అక్రమాలను మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చని చంద్రబాబు పేర్కొన్నారు.

### యువతకు పిలుపు

జగన్‌రెడ్డి రివర్స్ పాలనతో రాష్ట్రంలో ఎక్కువ నష్టపోయింది యువతే అని చంద్రబాబునాయుడు అన్నారు. యువత తమ భవిష్యత్ కోసం సమర్థవంతమైన నాయత్వాన్ని గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తరువాత కూడా కొత్తగా ఓట్లు నమోదు చేసుకునే అవకాశం ఉందని... దీన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 15తేదీ వరకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్ ద్వారా సులభంగా ఓటు హక్కు పొందాలని యువతకు సూచించారు. రాక్షస పాలన అంతంలో ప్రతి ఓటూ.. ప్రతి సీటూ కీలకమని... యువత తమ ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు ఓటు నమోదు చేసుకుని మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో చంద్రబాబు కోరారు.

---

## జగన్ మూకలకు
# ఇవే చివరిరోజులు

- మునయ్య హత్యపై లోకేష్ ఆగ్రహం



అమరావతి(చైతన్యరథం): జగన్ గొడ్డలి పార్టీకి పోయేకాలం దగ్గర పడుతున్న కొద్దీ రక్త దాహం మరింత పెరిగిపోయిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే వైకాపా సైకోలు మునయ్యని మట్టుబెట్టారన్నారు.
గిద్దలూరు మండలం గడికోట పంచాయతీకి చెందిన పాముల మునయ్య టీడీపీలో చేరిన రోజే చంపేస్తామని వైకాపా మూకలు హెచ్చరించారు. పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినా చర్యలు శూన్యం. చివరికి ప్రజాగళం సభకు వెళ్లాడనే కక్షతో దారుణంగా గొడ్డలితో నరికి మునయ్యను చంపేశారు. బాబాయ్‌పై గొడ్డలి వేటేసి అబ్బాయి అధికారం దక్కించుకున్నాడు. ఆ అధికారం పోతుందనే భయంతో తెలుగుదేశం జెండా పట్టిన కార్యకర్తలపై గొడ్డలి ఎత్తుతున్నారు. జగన్‌కి, ఆయన సైకో సైన్యానికి, గొడ్డలి దాడులకు ఇవే ఆఖరి రోజులు. మునయ్య కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుంది. దోషులను చట్టం ముందు నిలబెడతామని లోకేష్ హెచ్చరించారు.

## అచ్చెన్న ముందస్తు బెయిల్‌పై
# విచారణ 27కు వాయిదా




అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అచ్చెన్నాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ఈనెల 27కు హైకోర్టు వాయిదా వేసింది. స్కిల్ కేసులో నిందితుడిగా ఉన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.

## 'సీ-విజిల్' యాప్ ద్వారా
# ఎన్నికల్లో అక్రమాలకు అడ్డకట్ట

*ఫిర్యాదు చేసిన 100 నిమిషాల్లో చర్యలు*

న్యూఢిల్లీ: ఎన్నికల్లో అక్రమాలకు, నిబంధనలకు ఉల్లంఘనలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం 'సీ-విజిల్' యాప్‌ను ప్రవేశపెట్టింది. మీ ఫోన్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఎన్నికల ఉల్లంఘనలపై సాక్ష్యాలతో సహా అందులో ఫిర్యాదు చేయవచ్చు. ఫొటో, వీడియో లేదా ఆడియో రూపంలో రికార్డ్‌చేసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఫిర్యాదు చేసిన 5నిమిషాల్లో ఎన్నికల అధికారులు రంగంలోకి దిగుతారు. దీనిపై విచారణచేపట్టి 100నిమిషాల్లో సదరు ఫిర్యాదుపై కచ్చితమైన చర్యలు తీసుకుంటారు.

---

- దైర్యంగా బయటకు వచ్చి న్యాయంకోసం నిలబడాలి
- రాష్ట్రం పరువు తీసిన వారిని ఇంటికి సాగనంపాలి
- కార్యకర్తలకు భువనేశ్వరి పిలుపు

# అవినీతిపరులను అడ్డుకుందాం... రాష్ట్రాన్ని కాపాడుకుందాం

రాయచోటి (చైతన్యరథం): రాష్ట్రంలో తిష్ట వేసిన అవినీతిపరులను రాయలసీమ ప్రజలు పౌరుషంగా అడ్డుకోవాలని...వారి చేతిలో నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పార్టీ కార్యకర్తలకు టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. రాయచోటి నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటన సందర్భంగా కార్యకర్తలతో భువనేశ్వరి మాట్లాడుతూ... చంద్రబాబు పాలనలో సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్‌గా పేరు పొందిన ఏపీ నేడు అప్పుల ఆంధ్రప్రదేశ్ అయ్యిందన్నారు. గతంలో ఏపీలో ఉన్న పరిశ్రమలన్నీ పక్కనున్న రాష్ట్రాలకు తరలివెళ్లిపోయాయి. యువతకు ఉద్యోగావకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ పాలనలో ఏపీకి పెట్టుబడులు వస్తే.. నేడు ఆ కంపెనీలు ఏపీని వదిలి పారిపోతున్నాయి.రాష్ట్ర సచివాలయాన్ని సహా తాకట్టు పెట్టి, అప్పులు తెచ్చి ఆ అప్పులను మన నెత్తిమీద వేస్తున్నారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు,నాయకులను గత 5ఏళ్లుగా అనేక ఇబ్బందులకు గురిచేశారు. దేశంలోనే రాజధానిలేని ఏకైక రాష్ట్రంగా ఏపీని మార్చారు.ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు రాయలసీమ కార్యకర్తలు పౌరుషంగా బయటకు రావాలి. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు నడుం బిగించాలి. ఎవరు ఎదురొచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనిపోరాడాలి... తెలుగుదేశం జెండాను ఎగరేయాలి. చంద్రబాబు ఏంచేస్తారో అవే చెబుతారు. 2024లో మన ప్రభుత్వం వచ్చిన వెంటనే యువతకు 20లక్షల ఉద్యోగ,ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి, రైతులకు సంవత్సరానికి రూ.20వేలు పెట్టుబడిసాయం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు నెలకు రూ.1,500, చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సదుపాయం అందిస్తామని చంద్రబాబు చెప్పారు. మహిళలు కూడా చంద్రబాబు అక్రమ అరెస్టుసమయంలో అలు పెరుగని పోరాటం చేశారు. పోలీసులు ఇబ్బందులు పెట్టినా ఎక్కడా వెనకడుగు వేయకుండా మా కుటుంబానికి అండగా నిలిచారు. ప్రతి ఒక్కరికీ మేం రుణపడి ఉంటాం. వచ్చే ఎన్నికల్లో మహిళలు కూడా తమవంతు తెలుగుదేశంపార్టీ విజయానికి కృషిచేయాలని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.

# కష్టంలో ఆదుకోవటం మా బాధ్యత

- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ
- రాయచోటిలో 'నిజం గెలవాలి'
- రెండు కుటుంబాలకు భువనమ్మ భరోసా
- రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందజేత

రాయచోటి (చైతన్యరథం): టీడీపీకి కార్యకర్తలే ప్రాణమని, వారికి కష్టం వస్తే ఆదుకోవటం తమ బాధ్యత అని పార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలో ఆమె పర్యటించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులు చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందించేందుకు నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బుధవారం తొలుత రాయచోటి నియోజకవర్గం, గాలివీడు మండలం, ఎగువగొట్టివీడు గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 17న మృతిచెందిన ఎన్ రెడ్డెమ్మ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. రెడ్డెమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. తరువాత రాయచోటి పట్టణం, రాజులకాలనీలో గత ఏడాది సెప్టెంబర్ 14న మృతి చెందిన ఎం.రవీంద్రరాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. భువనేశ్వరిని చూసి రవీంద్ర రాజు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. రవీంద్ర కుటుంబ సభ్యులను ఓదార్చిన భువనేశ్వరి రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించారు.





# పెద్దిరెడ్డిది ఒళ్లుబలిసిన అహంకారం

## మండిపడ్డ అచ్చెన్నాయుడు

- మాఫియాలు, కళంకిత పోలీసుల పొత్తు లేకుండా పెద్దిరెడ్డి గెలవలేడు
- స్వేచ్ఛగా పోలింగ్ జరిగితే పుంగనూరులో ఓటమి ఖాయం
- బాధిత కుటుంబాల చేతుల్లో పెద్దిరెడ్డే వికలాంగుడౌతాడు
- వైకాపాకు సత్తా ఉంటే పొత్తులపై ఎందుకు విషం కక్కుతున్నారు?



అమరావతి(చైతన్యరథం): మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అహంకార పూరితంగా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. చంద్రబాబు రాజకీయ వికలాంగుడంటూ చేసిన వ్యాఖ్యలపై అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దిరెడ్డి ఎన్నో హత్యలు చేయించాడు. ఈ హత్యలకు బలైన కుటుంబాల చేతుల్లో ఎప్పుడో ఒకప్పుడు పెద్దిరెడ్డి వికలాంగుడవుతాడేమోనని అతని అంతరాత్మ చెబుతున్నట్టున్నది. అందుకే పెద్దిరెడ్డి తన స్థితిని చంద్రబాబుకు అంటగట్టి నోరుపారేసుకుంటున్నాడని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. రౌడీలు, మాఫియాలు, కళంకిత పోలీసుల పొత్తు లేకుండా పెద్దిరెడ్డి పుంగనూరులో గెలవలేడనేది కొండంత సత్యం. అందుకే 700 మందిపై అక్రమ కేసులు పెట్టించాడు. ప్రతిపక్ష నేతల ఇళ్లు, కార్యాలయాలు ధ్వంసం చేయించాడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో హింసకు పాల్పడి నామినేషన్లు వేయకుండా అడ్డుకొన్నాడు. పొత్తులు పెట్టుకొన్నందుకు చంద్రబాబును రాజకీయ వికలాంగుడంటున్న పెద్దిరెడ్డికి దమ్ముంటే నరేంద్రమోదీ పొత్తులపై ఆ మాట అనగలడా? టీడీపీ పొత్తులు బహిరంగం. జగన్ రెడ్డివి చీకటి పొత్తులు కాదా? మాఫియాలతో, కళంకితులతో జగన్ పొత్తులు ప్రజలకు తెలుసు. రావణ వధ కోసం శ్రీరాముడే వానరులతో పొత్తు పెట్టుకున్నాడు. దోపిడీ, నేరాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రజాకాంక్ష మేరకే టీడీపీ పొత్తులు. వైకాపాకు సత్తా ఉంటే పొత్తులపై ఎందుకు విషం కక్కుతున్నారని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

### టెక్కలి నియోజకవర్గంలో

## ఆచ్చెన్న, రామ్మోహన్‌నాయుడు ప్రచారం



టెక్కలి: ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో టీడీపీ ఎన్నికల ప్రచార జోరు పెంచింది. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని కోటబొమ్మాళి మండలం కిట్టయ్యపేట, సోమనాథపురం, ఎండపేట, పట్టుపురం గ్రామాల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలే టీడీపీని అధికారంలోకి తెస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఇంటింటికి కరపత్రాలను పంచి కూటమిని గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ ముఖ్యనాయకులు, కూటమి నేతలు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

### అచ్చెన్న సమక్షంలో పార్టీలోకి చేరికలు

ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ పని అయిపోయిందని, దోచుకోవడం తప్ప వైసీపీ ఇంకేమీ తెలియదని అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ పాలనపై ఆ పార్టీ నేతలకే నమ్మకం లేదని, ఇక ప్రజలకు ఏం నమ్మకం కలిగిస్తారని ప్రశ్నించారు. జగన్ సైకో తనాన్ని భరించలేక నేడు అనేకమంది టీడీపీలో చేరుతున్నారని, పార్టీ అధికారంలోకి రాబోతుందనేందుకు ఈ చేరికలే నిదర్శమన్నారు. బుధవారం నియోజకవర్గంలోని కోటబొమ్మాళి మండలం పట్టుపురం పంచాయతీ సోమనాథపురం తదితర గ్రామాల నుండి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.









### ఎస్సీ, ఎస్టీలే లక్ష్యంగా

## జగన్‌మూక దాడులు

- భయపెట్టి ఎన్నికల్లో గెలవాలని కుట్ర
- దళిత అభ్యర్థిపై దాడిచేస్తుంటే పోలీసులు చోద్యం చూస్తారా?
- వైసీపీ గూండాలపై తక్షణమే చర్యలు తీసుకోండి
- టీడీపీ సీనియర్ నేత వర్ల డిమాండ్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలే లక్ష్యంగా చేసుకొని జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ మూకలు విచ్చలవిడిగా దాడులకు తెగబడుతున్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ దళితులను భయ భ్రాంతులకు గురిచేయడం ద్వారా ఎన్నికల్లో ఫలితాలను తమకు అనుకూలంగా మలుచుకోవాలన్నది వైసీపీ గూండాల ఆలోచనగా కన్పిస్తోందని ఒక ప్రకటనలో వర్ల పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళికి విరుద్ధంగా ప్రత్తిపాడులో వైసీపీ అభ్యర్థి బాలసాని కిరణ్‌కుమార్ వాలంటీర్లతో సమావేశం ఏర్పాటుచేశారు. దీనిని ప్రశ్నించేందుకు వెళ్లిన టీడీపీ అభ్యర్థి, మాజీ సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన బూర్ల రామాంజనేయులుపై వైసీపీ గూండాలు స్వైరవిహారం చేసి వాహనం ధ్వంసం చేసి, ఆయనపై దాడికి ప్రయత్నించారు. ప్రజాగళం సభకు వెళ్లాడన్న అక్కసుతో గిద్దలూరు మండలం పరమేశ్వరనగర్ కు చెందిన గిరిజనుడు మునయ్యను వైసీపీ గూండాలు గొడ్డలితో అత్యంత దారుణంగా నరికి చంపారు. ఆ ఘటన జరిగి 24గంటలు గడవకముందే ప్రత్తిపాడులో దళితుడైన టీడీపీ అభ్యర్థి రామాంజనేయులు వాహనాన్ని ధ్వంసంచేసి ఆయనపై హత్యాయత్నానికి తెగబడ్డారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించడమంటే బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడమే. అదేమని ప్రశ్నించిన రామాంజనేయులుపై దాడికి పాల్పడటం దారుణం. ప్రత్తిపాడులో రామాంజనేయులుపై దాడిచేసిన వైసీపీ గూండాలపై కేసులు నమోదు చేసి, కఠినచర్యలు తీసుకోవాలి. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వైసీపీ అభ్యర్థితో సమావేశమైన వాలంటీర్లందరినీ తక్షణమే తొలగించాలి. తాడేపల్లి ప్యాలెస్ ప్రలోభాలకు లొంగి ఏకపక్షంగా వ్యవహరించే పోలీసులపై కూడా చర్యలు తీసుకోవాలి. పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దేనని వర్ల స్పష్టం చేశారు.

- అభివృద్ధిలో భాగస్వాములైన ఉద్యోగులనూ వేధించారు
- చంద్రబాబుతోనే రాష్ట్ర పునర్నిర్మాణం సాధ్యం
- మేం వచ్చాక ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు
- ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్

# జగన్ అరాచకపాలనతో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్!



మంగళగిరి(చైతన్యరథం): జగన్ అరాచకపాలనతో ఏపీ బ్రాండ్ దెబ్బతిందని, జె-ట్యాక్స్, కక్షపూరిత విధానాల కారణంగా రాష్ట్రానికి ఆదాయం సమకూర్చే అమర్‌రాజా వంటి పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లాయని యువనేత నారా లోకేష్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం కుంచనపల్లి అపర్ణ అపార్ట్‌మెంట్‌లో బుధవారం బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమం ద్వారా అక్కడి నివాసితులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... 2014లో రాష్ట్ర విభజన తర్వాత కనీసం నిలువ నీడకూడా లేని ఏపీకి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు అహోరాత్రులు శ్రమించి గుజరాత్, కర్నాటక, మహారాష్ట్ర వంటి అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు దీటుగా తీర్చిదిద్దారు. ఒక్కఛాన్స్ మాయలో పడి జగన్‌ను గెలిపించినందుకు నేడు 5కోట్లమంది ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన విధ్వంసం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. జగన్ దెబ్బకు ఏపీలో తప్ప వెనుకబడిన రాష్ట్రాలకైనా వెళతామనే పరిస్థితికి పారిశ్రామికవేత్తలు వచ్చారు. దేశంలో వ్యాక్సిన్ తయారీలో అగ్రగామి సంస్థగా ఉన్న భారత్ బయోటెక్ ఒడిశాలో తమయూనిట్‌ను ఏర్పాటుచేసింది. రాష్ట్రఖజానాకు అత్యధికంగా పన్నుల రూపంలో ఆదాయం సమకూర్చే అమర్‌రాజా పరిశ్రమను వేధించడంతో తెలంగాణాకు వెళ్లి యూనిట్ స్థాపించారు. దీనివల్ల అంతిమంగా నష్టపోయింది ఏపీలోని చదువుకున్న నిరుద్యోగ యువత. రాష్ట్రప్రజలు ఆలోచించి ఈ ఆరాచక విధానాలకు ఓటుద్వారా చెక్ పెట్టాల్సిన ఆవశ్యకత ఉంది. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని ప్రతిజిల్లాకు ఒక్కో రంగంపై దృష్టిపెట్టి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు కృషిచేశారు. అనంతపురంలో ఆటోమొబైల్, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, కర్నూలులో సోలార్ ఎనర్జీ, విశాఖలో ఐటీ, గోదావరి జిల్లాల్లో ఆక్వా, పామాయిల్.. ఇలా ప్రతిజిల్లాకు అక్కడ ఉన్న వనరులను గుర్తించి పరిశ్రమలను ప్రోత్సహించారు. ఫలితంగా చంద్రబాబు హయాంలో 40వేల పరిశ్రమలు, 6లక్షల ఉద్యోగాలు వచ్చాయని జగన్ ప్రభుత్వమే చెప్పింది.

సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యతనిస్తూ ముందుకు నడిపించాలన్నది టీడీపీ విధానం. అభివృద్ధి చేయకుండా ఎడాపెడా అప్పులు చేయడంవల్ల ఆ భారం రాష్ట్ర ప్రజలంతా మోయాల్సి వస్తుంది. ఇప్పుడు ఏపీలో జరుగుతున్నది ఇదే. సంక్షోభాలను సవాల్ గా స్వీకరించి అభివృద్ధికి బాటలు వేయడం చంద్రబాబుకి వెన్నతోపెట్టిన విద్య. 1995, 2014లో కూడా గడ్డు పరిస్థితుల్లోనే రాష్ట్రపగ్గాలు చేపట్టిన చంద్రబాబు నాయుడు నిరంతరం అవిశ్రాంతంగా శ్రమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పట్టాలెక్కించారు. జగన్ పాలనలో అస్తవ్యస్తంగా మారిన రాష్ట్రాన్ని ఎన్నికలయ్యాక చంద్రబాబు నాయుడు ఖచ్చితంగా గాడిలో పెడతారు. రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమైంది, వారు పనిచేసే ఆఫీసుల్లో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములైన ఉద్యోగులను కూడా దొంగలుగా చిత్రీకరించి వేధింపులకు గురిచేశారు. పదవీవిరమణ చేసినవారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పూర్తి సౌకర్యాలతో సొంతభవనాలు నిర్మిస్తామని యువనేత లోకేష్ చెప్పారు.

# అవకాశమీయండి... మంగళగిరి రూపురేఖలు మారుస్తా!

**- బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమంలో యువనేత**

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని యువనేత నారా లోకేష్ అన్నారు. పూర్తి మౌలిక సదుపాయాలతో మంగళగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడానికి తన వద్ద ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం కుంచనపల్లి అపర్ణ, పారామౌంట్, అర్నిక అపార్ట్‌మెంటు వాసులతో బుధవారం బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమం ద్వారా సమావేశమయ్యారు. బ్లాక్ డెవలప్‌మెంట్ మోడల్‌తో తాగునీరు, రోడ్లు, డ్రెన్లు, పార్కులు, శ్మశానవాటికల నిర్మాణం చేపడతామన్నారు. కొండ ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా తయారు చేస్తా. తాడిపత్రి మున్సిపాలిటీని ఆదర్శంగా తీసుకుని మంగళగిరిని క్లీన్ సిటీగా తీర్చిదిద్దుతా. ఎంపీ అభ్యర్థి పెమ్మసాని, నేను డబుల్ ఇంజన్‌లా నియోజకవర్గాన్ని అభివృద్ధిచేస్తాం. 2019లో కేవలం 21రోజుల ముందు రావడంతో నేను ఓడిపోయాను. నా ఓటమిని ఎత్తి చూపుతూ చంద్రబాబుని అనేక అవమానాలకు గురిచేశారు. ఓడిపోయినప్పటికీ కసి, పట్టుదలతో ప్రజల్లోనే ఉంటూ సేవలందిస్తున్నా. సొంత నిధులతో 29సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం, చేనేతలను ఆదుకోవడానికి వీవర్స్‌శాలలను ఏర్పాటుచేశాం. చంద్రబాబు విజన్‌తో ఒక్కో కంపెనీని వెదుక్కుంటూ వెళ్తాం, కంపెనీలను రప్పించి ఉద్యోగాలు సృష్టిస్తాం. నాడు రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రైతులకు చంద్రబాబు అండగా నిలచారు. దీనివల్ల మామిడి, అరటి, చీనీ, దానిమ్మ వంటి పంటలను అక్కడి రైతులు పండించగలుగుతున్నారు. తాడేపల్లిలో జగన్ ఇంటి సమీపంలోనే గంజాయి విచ్చలవిడిగా లభిస్తోంది, మహిళలు బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొనడం సిగ్గుచేటు. గంజాయి ఒకతరాన్ని నాశనంచేస్తుంది.గతంలో చంద్రబాబు అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి ఏజన్సీలో గంజాయి పంటను ధ్వంసం చేయించి, కాఫీ, ఇతర హార్టికల్చర్ పంటలు వేసేలా గిరిజనులను ప్రోత్సహించారు. చంద్రబాబునాయుడు కష్టజీవి, జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి కచ్చితంగా గాడిలో పెడతారని లోకేష్ పేర్కొన్నారు.





## ఓపెన్ డ్రైనేజ సమస్యను పరిష్కరించండి

ఈ సందర్భంగా అపర్ణ అపార్ట్‌మెంట్ వాసులు తమ సమస్యలను తెలియజేస్తూ... తమ ప్రాంతంలో ఉన్న ఓపెన్ డ్రైనేజి కారణంగా దోమలు పెచ్చరిల్లి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. రేయింబవళ్లు తిరుగుతున్న ఇసుక లారీల కారణంగా కంటిమీద కునుకు ఉండటం లేదు. రైతుబజారు అందుబాటులో లేకపోవడంతో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులకు చాలా దూరం వెళ్లాల్సి వస్తోంది. ప్రతిఏటా మా అపార్టుమెంట్ ప్రజలు కోటిరూపాయలకు పైగా పన్నుల రూపంలో చెల్లిస్తున్నప్పటికీ కనీస సదుపాయాలు కల్పించడం లేదు. కరకట్టరోడ్డు ఇరుకుగా ఉండటం వల్ల సచివాలయం, హైకోర్టుకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని చెప్పారు. లోకేష్ స్పందిస్తూ... గత టీడీపీ ప్రభుత్వంలో కరకట్ట రోడ్డుకు కనెక్టివిటీతో ప్రత్యామ్నాయంగా రోడ్డు నిర్మిస్తుంటే ఎమ్మెల్యే ఆర్కేనే కేసువేసి అడ్డుకున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చాక సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తిచేసి ట్రాఫిక్ కష్టాలు తొలగిస్తాం. అండర్‌గ్రౌండ్ డ్రైనేజిని ఏర్పాటు చేసి ఓపెన్ డ్రెన్ సమస్యను పరిష్కరిస్తాం. పట్టణంలో అవసరమైన చోట అండర్ పాస్, ఫ్లైఓవర్లు ఏర్పాటు చేస్తాం. కృష్ణానది నుంచి పైప్ లైన్ ద్వారా తాగునీటి సౌకర్యం కల్పిస్తాం,మహా ప్రస్థానాలను నిర్మించి శ్మశాన వాటిక సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### అరాచకశక్తి వల్లే ప్రజలకు కష్టాలు: పెమ్మసాని

గత ఎన్నికల్లో ఒక అరాచకశక్తికి అవకాశం ఇవ్వడంవల్ల రాష్ట్ర ప్రజానీకం ఎన్నికష్టాలు పడుతున్నారో ప్రత్యక్షంగా చూస్తున్నామని గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఇక్కడ నుంచి మన పిల్లలు ఎందుకు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలకు వలస వెళ్లాల్సి వస్తుందో ఆలోచించాలి. జగన్ విధ్వంసక పాలనతో ఇప్పటికే ఈ ప్రాంతంలో విలువైన భూముల ధరలు సగానికి పైగా పడిపోయాయి, మరోసారి ఆయన వస్తే ఇంకా అధఃపాతాళానికి పడిపోతాయి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. ఆయన విజన్ ద్వారా సంపద పెరిగి పెద్దఎత్తున సంక్షేమకార్యక్రమాలు చేపట్టడానికి అవకాశమేర్పడుతోంది.రాబోయే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ మరో లోకేష్‌లా పనిచేసి టీడీపీని భారీమెజారిటీతో గెలిపించండి. ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటుహక్కును సద్వినియోగం చేసుకొని రాష్ట్రాభివృద్ధికి మీవంతు సహకారం అందించాలని పెమ్మసాని కోరారు.

చైతన్యరథం

# మంగళగిరిలో చేనేతకు పూర్వవైభవం తీసుకొస్తా!

## కొత్త మగ్గాలు, మార్కెట్ సదుపాయం | చేనేత సొసైటీల ప్రతినిధులతో భేటీలో లోకేష్



అమరావతి (చైతన్యరథం): మంగళగిరి నియోజక వర్గంలో చేనేతకు పూర్వవైభవం తీసుకువస్తానని నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లిలోని నివాసంలో చేనేత సొసైటీల ప్రతినిధులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరి అంటేనే చేనేతకు ప్రసిద్ధి. ఒడిదుడుకుల్లో ఉన్న చేనేత రంగానికి చేయూతనిస్తామన్నారు. ఇప్పటికే మంగళగిరిలో వీవర్స్‌శాల ఏర్పాటుచేసి ఉపాధి కల్పించాం. టాటా తనేరియాతో ఒప్పందం కుదుర్చుకుని సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాం. సరికొత్త డిజైన్స్ ను తీసుకురావాల్సిన అవసరం ఉంది. అధికారంలోకి వచ్చాక చేనేతకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తాం. కొత్త మగ్గాలను తీసుకువచ్చి మార్కెట్ సదుపాయాలను పెంచుతాం. కేంద్రంతో మాట్లాడి చేనేత రంగంపై జీఎస్టీ లేకుండా చేస్తాం. చేనేతలను ప్రైవేటు కంపెనీలతో అనుసంధానించి అవకాశాలను విస్తృతపరుస్తాం. ఆప్కోపై ఆధారపడకుండా మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం. యువగళం పాదయాత్ర సమయంలో ధర్మవరం, వెంకటగిరిలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశా. మంగళగిరి నియోజకవర్గంలో చేనేత కార్మికులు పడుతున్న కష్టాల పై నాకు పూర్తి అవగాహన ఉంది. మగ్గాలను అప్ గ్రేడ్ చేసి మెరుగైన కొత్త డిజైన్లు తీసుకువస్తాం. మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూమి వివాదాన్ని పరిష్కరిస్తామని లోకేష్ చెప్పారు.

### అభివృద్ధిలో వ్యాపారులదీ కీలకపాత్రే

రాష్ట్రాభివృద్ధి, ఉద్యోగాల కల్పనలో వ్యాపారులు, రిటైల్ వ్యాపారులదీ కీలకపాత్రే. మన ప్రభుత్వం వచ్చాక మీరు అడిగినవి చేస్తాను...కానీ ఉద్యోగావకాశాలు కల్పించాలి. కాస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని తీసుకువస్తామని యువనేత లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో బుధవారం వ్యాపారులతో జరిగిన సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం. గత ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజలకు సేవ చేయాలన్న కసి, పట్టుదలతోనే మంగళగిరి ప్రజలను అంటిపెట్టుకుని సొంత నిధులతో సేవలందిస్తున్నానని యువనేత లోకేష్ చెప్పారు. అభివృద్ధి చేయాలనే తపన నాలో ఉంది. మంగళగిరిలో పుట్టి పెరగకపోయినా...సొంత ఊరులా భావించే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాను. మంగళగిరి ప్రజలకు శక్తివంచన లేకుండా సేవ చేస్తానన్నారు. ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ.... చెత్తపన్ను చెల్లించకపోతే చెత్త తీసుకెళ్లడం లేదని, హోటళ్ల నుండి నెలకు రూ.3వేల చెత్త పన్నులు వసూలు చేస్తున్నారు, దూరప్రాంతాల నుంచి వచ్చే సరుకురవాణా వాహనాల నుంచి ఆశీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే వ్యాపారస్తుల పై పన్ను భారం తగ్గిస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

### రోటరీ సామాజిక సేవ ప్రశంసనీయం

సామాజిక సేవలో రోటరీ క్లబ్ సంస్థ సేవలు ప్రశంసనీయమని యువనేత నారా లోకేష్ కొనియాడారు. ఉండవల్లి నివాసంలో మంగళగిరి, తాడేపల్లి రోటరీ క్లబ్ ప్రతినిధులతో పాటు రెడ్‌క్రాస్ ప్రతినిధులతో బుధవారం లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. 2నెలల్లో ప్రజాప్రభుత్వం వచ్చాక రోటరీ లాంటి స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. క్యాన్సర్ పరీక్షల కోసం స్క్రీనింగ్ నిర్వహించే సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని ప్రతినిధులు కోరగా, బసవతారకం క్యాన్సర్ ట్రస్ట్ నుంచి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో నాలుగేళ్ల పది నెలలుగా నా పనితీరును చూశారు. పేదరికం లేని మంగళగిరిని చూడటమే నా లక్ష్యం. అందరం కలిసి సంకల్పంతో మంగళగిరిని అభివృద్ధి చేద్దాం. నేను, పెమ్మసాని చంద్రశేఖర్ కలిసి డబుల్ ఇంజన్ లా పనిచేస్తాం. భారీ మెజార్టీతో మమ్మల్ని గెలిపించాలని కోరారు. ఈ సమావేశాల్లో గుంటూరు పార్లమెంట్ నాయకులు పెమ్మసాని చంద్రశేఖర్, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.









చైతన్యరథం

# ఎన్డీఏ కూటమికి లోక్‌సత్తా మద్దతు

**- ప్రకటించిన జేపీ**




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన కొన సాగుతోందని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయ ప్రకాశ్ నారాయణ మండిపడ్డారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మద్దతు ఇస్తున్నామని బుధవారం ఆయన ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో కులాల మధ్య పోరాటం జరుగుతోందని వివరించారు. సుపరిపాలన అంటే సంక్షేమం మాత్రమే కాదన్నారు. అభివృద్ధి చేస్తేనే మంచి పాలన ఇచ్చినట్టు అవుతుందని అభిప్రాయ పడ్డారు. అప్పులు తీసుకొచ్చి సంక్షేమంకోసం ఖర్చుచేయడం సరికాదని జేపీ సూచించారు. సంక్షేమమే పాలన అనుకుంటే ఆదేశం, రాష్ట్రం అధోగతి పాలు కావడం ఖాయం అని హెచ్చరించారు. నేటి బాలలే రేపటి పౌరులు అంటారు. పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించాలని జయప్రకాశ్ నారాయణ సూచించారు. పేదరికం సమూలంగా వెళ్లిపోవాలని, అప్పుడే అభివృద్ధి జరుగుతోందని పేర్కొ న్నారు. సంక్షేమం అంటే తాత్కాలిక ప్రయోజనాలు అని, అభివృద్ధి అంటే దీర్ఘకాలిక సంపద సృష్టించడం అని వివరించారు. ఉపాధి కల్పించి, పెట్టుబడులు అందజేసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రగతి మాట లేకుండా పోయింది. ఐదేళ్లలో ఏపీ పేరు దిగజారి పోయింది. పెట్టుబడులు పెట్టేందుకు భయపడే పరిస్థితి వచ్చింది. దోపిడీ చేస్తూ.. సంక్షేమ పథకాలు అమలు చేశామని చెబుతున్నారు. ప్రజాపాలన ఇది కాదని జేపీ ధ్వజమెత్తారు.

## ఒడిశా కన్నా దారుణం

ఒడిశా కన్నా దారుణంగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి మారిందని జేపీ మండిపడ్డారు. మన రాష్ట్రంలో వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం ఉండి రెవెన్యూ పెంచుకోలేక పోయారు. కుల,మతం,హింస రాజ్య మేలిన ఉత్తరప్రదేశ్ తీరు కూడా మారింది. ఏపీ పరిస్థితి మాత్రం నానాటికీ దిగజారుతోందని జేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## జేపీ నిర్ణయాన్ని స్వాగతించిన చంద్రబాబు



ఎన్డీఏ కూటమికి మద్దతు ఇచ్చేందుకు లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాష్ నారాయణ తీసుకున్న టీడీపీ అధినేత చంద్రబాబు స్వాగతించారు. ప్రగతిశీల, ప్రజాస్వామిక ఆంధ్రప్రదేశ్ కోసం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి మద్దతు ఇవ్వాలని జయప్రకాష్ నారాయణ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానన్నారు. తీవ్ర ముప్పు పొంచి ఉన్న మన రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు భావసారూప్యత గల వ్యక్తులు, సంస్థలు అందరూ కలిసి రావాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## జేపీకి లోకేష్ కృతజ్ఞతలు



లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయ ణ ఏపీ ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి మద్దతు ప్రకటించడంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించారు. అన్ని అంశాల పై సమగ్రఅవగాహన కలిగిన జయప్రకాశ్ నారాయణవంటి మేధావి ఏపీఎన్నికల్లో కూటమికి మద్దతు పలకడం హర్షణీయం అనిపేర్కొన్నారు. ఏపీలో ప్రజా స్వామ్య పరిరక్షణకు మీవంతు పాత్రను పోషించేందు కు ముందుకు రావడంపట్ల మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను సర్ అంటూ లోకేశ్ ట్వీట్ చేశారు

---

బీసీల ఆత్మగౌరవాన్ని తాడేపల్లి ప్యాలెస్‌కు

## తాకట్టు పెట్టిన బీసీల ద్రోహి ఆర్ కృష్ణయ్య

*- స్వలాభం కోసం బీసీల ఆత్మ గౌరవంతో ఆటలాడుతామంటే తాట తీస్తాం*

*- నిప్పులు చెరిగిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు*

అమరావతి(చైతన్యరథం): ఐదేళ్ళుగా బడుగు బలహీన వర్గాలపై జగన్ రెడ్డి ఊచకోతను చూస్తూ కూడా జగన్ రెడ్డికి భజన చేస్తున్న ఆర్ కృష్ణయ్యకి బీసీల గురించి మాట్లాడే అర్హత లేదని టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. బీసీలను అణగదొక్కి దాడులు, హత్యలు చేస్తూ చరిత్రలో ఎన్నడూ చేయనంత ద్రోహం జగన్ రెడ్డి బీసీలకు చేశాడు.. అయినా జగన్ రెడ్డికి వంత పాడటానికి ఆర్ కృష్ణయ్య సిగ్గు పడాలని ఒక ప్రకటనలో బీటీ నాయుడు దుయ్యబట్టారు. ఆర్ కృష్ణయ్య లాంటి చీడ పురుగులకు బీసీ పేరు చెప్పుకునే అర్హత కూడా లేదు. వందలాది మంది బీసీల ప్రాణాలు తీసిన జగన్ రెడ్డి పంచన చేరినప్పుడే కృష్ణయ్య నీచ బుద్ధి ప్రజలకు అర్థమైంది.

బీసీలపై దాడులు చూస్తూ కూడా నోరెత్తని కృష్ణయ్య.. నేడు జగన్‌రెడ్డి సంఘసంస్కర్త అనడం హాస్యాస్పదంగా ఉంది. బీసీల కోసం పోరాడుతూనే ఉన్నానని గప్పాలు చెప్పుకోవడం కాదు, అమర్నాథ్ గౌడ్‌ని పెట్రోల్ పోసి తగలబెట్టినపుడు, తోట చంద్రయ్య పీక కోసి చంపినపుడు ఎక్కడున్నావ్? బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్‌ను రద్దు చేస్తుంటే ఏం చేశావు? సబ్‌ప్లాన్ నిధులు మళ్లించి, బీసీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి, బీసీ యువత జీవితాలను చిత్తు చేసినపుడు ఎక్కడున్నావ్? తాడేపల్లి కొంపకు తాబేదారుగా వ్యవహరించే కృష్ణయ్యకు బీసీ అని చెప్పుకునే అర్హత కూడా లేదు. బీసీలకు ఏం న్యాయం జరిగిందని జగన్ రెడ్డికి ఓటు వేయాలి? జగన్ రెడ్డికి భజన చేయడానికి తప్ప బీసీల కోసం ఈ ఐదేళ్ళలో ఒక్క రోజైనా కృష్ణయ్య పోరాటం చేసాడా? 139 జనరల్ స్థానాల్లో 49 స్థానాలు జగన్ రెడ్డి సొంత సామాజికవర్గానికి కేటాయించడమే సామాజిక న్యాయమా? బీసీల ఆత్మగౌరవాన్ని తాడేపల్లిలో తాకట్టు పెట్టిన కృష్ణయ్యను నమ్మే పరిస్థితుల్లో బీసీలు లేరు. బీసీలను తెలుగుదేశం పార్టీ నుంచి విడదీయడం ఎవ్వరి తరం కాదు. మరో 53 రోజుల్లో జగన్ రెడ్డితో పాటు కృష్ణయ్య లాంటి బీసీ ద్రోహులను, బీసీ కార్డు వాడుకుని బీసీల జీవితాలను ఛిద్రం చేసిన చీడ పురుగుల్ని రాష్ట్రం నుంచి ప్రజలు తరిమికొట్టడం ఖాయమని బీటీ నాయుడు స్పష్టం చేశారు.

---

# ఈసీ అనుమతిస్తేనే డీఎస్సీ పరీక్ష

- ప్రధాని సభలో భద్రతా లోపాలపై ఫిర్యాదును కేంద్రానికి పంపించాం
- గిద్దలూరు, ఆళ్లగడ్డ హత్యలపై ఎస్పీల నివేదిక కోరాం
- సీ విజిల్ యాప్ ఫిర్యాదులపై 100 నిమిషాల్లోనే చర్యలు
- వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటే తీవ్ర చర్యలు
- సీఈఓ మీనా స్పష్టీకరణ



అమరావతి: డీఎస్సీని వాయిదా వేయాలంటూ వెయ్యికి పైగా వినతులు వచ్చాయని, ఈ అంశాన్ని ఎన్నికల కమిషన్ కు నివేదిస్తున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. ఈసీ నుంచి అనుమతి వస్తేనే డీఎస్సీ పరీక్ష జరుగుతుందని స్పష్టం చేశారు. మీనా బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఏపీలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. అదే సమయంలో రాష్ట్రంలో 144 సెక్షన్ అమలవుతోందని, ఎలాంటి కార్యక్రమం అయినా సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం 173 బృందాలు తనిఖీల్లో పాల్గొంటున్నాయని, సీ విజిల్ యాప్ ద్వారా 1,307 ఫిర్యాదులు వచ్చాయని వెల్లడించారు. వచ్చిన ఫిర్యాదుల్లో 74 శాతం 100 నిమిషాల్లో పరిష్కరించామని చెప్పారు. వాలంటీర్లు, కాంట్రాక్టు ఉద్యోగులపై ఫిర్యాదులు వచ్చాయని, ఫిర్యాదులు వచ్చిన 46 మందిపై చర్యలు తీసుకున్నామని సీఈవో వివరించారు. ఫిర్యాదులు వచ్చిన వాలంటీర్లను విధుల నుంచి తొలగించామని స్పష్టం చేశారు. ఫిర్యాదులు వచ్చిన కొందరిని సస్పెండ్ చేశామని, క్రిమినల్ కేసులు పెట్టామని అన్నారు. ఒక్క వాలంటీర్లపైనే 40 కేసులు నమోదయ్యాయని, వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటే తీవ్ర చర్యలు తప్పవని మీనా హెచ్చరించారు. శ్రీకాకుళం డీఆర్వో, మరో డీఆర్వోపై కూడా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వైసీపీకి అనుకూలంగా వ్యవహరించారంటూ సదరు డీఆర్వోలపై ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు.

ప్రధానమంత్రి మోదీ సభలో భద్రతా లోపాలపై కూడా ఫిర్యాదు వచ్చిందని వెల్లడించారు. అయితే, ఈ భద్రతా లోపాల అంశం హోంశాఖ పరిధిలో ఉందని, అందుకే ఆ ఫిర్యాదును కేంద్రానికి పంపామని తెలిపారు. కోడ్ కారణంగా ప్రభుత్వ భవనాలపై నేతల ఫొటోలు, ప్రకటనలు తొలగించాలని ఆదేశించామని చెప్పారు. ఇప్పటివరకు 1.99 లక్షల పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగులు తొలగించామని వెల్లడించారు.

ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులతో కలిసి తిరగకూడదని స్పష్టం చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తుందని హెచ్చరించారు. సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదుల నమోదుతో 100 నిమిషాల్లోనే చర్యలు తీసుకునే విధంగా ఏర్పాట్లు చేశామని మీనా చెప్పారు. అధికారులకు ఫిర్యాదు చేస్తే కొంత ఆలస్యమయ్యే అవకాశం ఉందని, సీ విజిల్ యాప్ ద్వారా ఎవరైనా ఫొటో, వీడియో తీసి ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. రాష్ట్రంలో వివిధ అంశాలపై 385 ఎఫ్ఐఆర్ లు నమోదు చేశామని తెలిపారు. మూడు రోజుల్లో రూ.3.39 కోట్ల విలువైన నగదు, మద్యం స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. అందులో మద్యం విలువ రూ.1.69 కోట్లు ఉంటుందని అన్నారు. మద్యం ఉత్పత్తి, విక్రయాలపై కూడా దృష్టి పెట్టామని ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. ఇక, పవన్ కల్యాణ్ గాజు గ్లాసు చూపించిన అంశంపై నిషేధం లేదని, ఎవరైనా రాజకీయ ప్రకటనలు చేసుకోవచ్చని మీనా స్పష్టం చేశారు.

రాజకీయ హింస జరగకుండా చూడాలన్నదే మా లక్ష్యం. హింస రహిత, రీపోలింగ్ లేని ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గిద్దలూరు, ఆళ్లగడ్డలో రాజకీయ హత్యలు జరిగాయి. ప్రకాశం, నంద్యాల, పల్నాడు ఎస్పీలతో మాట్లాడుతాం. ఎస్పీల వివరణతో పాటు నివేదిక చూశాక చర్యలు తీసుకుంటామని సీఈవో స్పష్టం చేశారు.

---

# ప్రభుత్వోద్యోగులు, వాలంటీర్లపై వేటు

అమరావతి: రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఎన్నికల కార్యకలాపాల్లో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లపై వేటు పడుతోంది. శ్రీసత్యసాయి జిల్లాలో రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేశారు. పుట్టపర్తి ప్రభుత్వ పాఠశాల టీచర్ రామాంజనేయులు, కదిరి ప్రభుత్వ పాఠశాల సీనియర్అసిస్టెంట్ శివప్రసాద్‌లను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

నెల్లూరు జిల్లా ఏఎస్ పేట మండలంలో వైసీపీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న చౌటభీమవరం వాలంటీర్ ప్రసాద్‌పై వేటు వేశారు. నెల్లూరు జిల్లాలోనే ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన కలిగిరి-2 పరిధి గ్రామ వాలంటీర్‌ను తొలగించారు. వాలంటీర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

కడప జిల్లా ప్రొద్దుటూరులో వాలంటీర్ విధుల నుంచి గోపిరెడ్డి వెంకట ధనుంజయను తొలగించారు. వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్‌పై విచారణ చేపట్టి విధుల నుంచి తొలగించారు.

కడప జిల్లా జమ్మలమడుగులో వైసీపీకి ప్రచారం చేసిన 11 మంది వాలంటీర్లను తొలగించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించడంతో వీరిని విధుల నుండి తొలగిస్తూ ఈసీ చర్యలు తీసుకుంది.

అనకాపల్లి జిల్లా గోలుగొండ మండలం కొత్తమల్లంపేటలో వైసీపీకి ప్రచారంచేసిన వాలంటీర్లు విజయలక్ష్మి, దుర్గాభవానీలను కలెక్టర్ ఆదేశాల మేరకు విధుల నుండి తొలగించారు.

అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలో నలుగురు వాలంటీర్లపై వేటు పడింది. మల్లూరు పరిధిలో నలుగురు వాలంటీర్లను విధుల నుంచి తొలగించారు. వైసీపీ కండువాలు, టోపీలు పెట్టుకుని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు నిర్ధారణ కావటంతో విధుల నుండి తొలగించారు.

పల్నాడు జిల్లాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన మైదవోలు వీఆర్ఏపై వేటుపడిరది. వైసీపీ నేతల సమావేశంలో పాల్గొన్న వీఆర్ఏ నాగేశ్వరరావుపై అధికారులు చర్యలు తీసుకున్నారు.

పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం ఉణుదుర్రులో వైసీపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్లపై వేటువేశారు. 9మంది వాలంటీర్ల తొలగించారు.

ప్రొద్దుటూరులో వాలంటీరు సుబ్బారావు ఆధ్వర్యంలో వైసీపీలో చేరికలు జరిగాయి. సుబ్బారావు స్థానిక వివేకానంద కాలనీలో పలువురిని వైసీపీలో చేర్చినట్టు గుర్తించారు.

వైసీపీ కండువా వేసుకున్న సుబ్బారావు పార్టీ నేతలతో ఫొటో దిగాడు. సుబ్బారావు కొత్తపల్లి పంచాయతీ పరిధిలో వాలంటీరుగా వ్యవహరిస్తున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా కార్యక్రమం చేపట్టిన వాలంటీరు సుబ్బారావుపై కేసు నమోదైంది. దాంతో, వాలంటీరు సుబ్బారావును అధికారులు విధుల నుంచి తొలగించారు.

# వైసీపీ వాలంటీర్లుగా కొందరు ఐపీఎస్‌లు

- తెలంగాణలో మాదిరిగా ఇక్కడా ఫోన్ల ట్యాపింగ్
- ప్రధాని సభలో అలజడి ఐపీఎస్‌ల కుట్రే
- డబ్బు, మద్యం పంపిణీలో కీలకంగా కొందరు అధికారులు
- కళంకిత అధికారులను విధులనుండి తప్పించాలి
- మండిపడ్డ టీడీపీ నేత బొండా

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కొంత మంది ఐపీఎస్ అధికారులు తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలు పాటిస్తూ వైసీపీ వాలంటీరుల్లా వ్యవహరిస్తున్నారని.. గతంలో అనేక ఘటనల్లో వీరు పక్కాగా దొరికిపోయినా జగన్‌రెడ్డి ఆశీస్సులు ఉండటంతో వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో బొండా మాట్లాడుతూ రాష్ట్రంలోని పోలీసు అధికారుల ఏకపక్ష ధోరణిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణలో మాదిరిగానే ఇక్కడా కొందరు పోలీసు అధికారులు ప్రతిపక్ష నేతల ఫోన్లతో పాటు, చివరికి ఎన్నికల అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తున్నారన్నారు. మరికొందరు డబ్బు, మద్యం పంపిణీలో కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. కొద్దిమంది పోలీసు అధికారులకు జగన్‌రెడ్డి ఆశీస్సులు ఉండటంతో బరితెగించి ప్రవర్తిస్తున్నారని బొండా విమర్శించారు.

### ఐపీఎస్‌ల ఉద్యోగాలకే ముప్పు

బొప్పూడిలో ప్రధాని మోదీ పాల్గొన్న కూటమి సభను భగ్నం చేయడానికి ఐపీఎస్ అధికారులే కుట్ర పన్నారు. దీనిపై ఇప్పటికే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ఎన్నికల సంఘం స్పందించాల్సిన అవసరం ఉంది. మైక్ దగ్గరకు వచ్చి ప్రధానే స్వయంగా వచ్చి అప్రమత్తం చేసే వరకు పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారంటే జగన్‌రెడ్డి ఎంత బలంగా పల్నాడు ఎస్పీకి ఆదేశాలు ఇచ్చి ఉంటాడో అర్థం చేసుకోవచ్చు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏ రాజకీయ పార్టీ అయినా తమ పార్టీ నాయకులను ఎన్నికల కార్యకలాపాలకు వాడుకుంటారు. కానీ,వైసీపీ మాత్రం బరితెగించి వైసీపీ నాయకులు చేయాల్సిన పనులను ఐపీఎస్ అధికారుల చేత చేయిస్తోంది. పోలీసులు ఎంత దిగజారిపోయి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారో చిలకలూరి పేట సభతో అర్థమయింది. జగన్‌రెడ్డి మరో 45రోజుల్లో రాష్ట్రం విడిచి పారిపోబోతున్నాడని పోలీసు అధికారులు అర్థం చేసుకోవాలి. పోలీసులు ఇప్పటికే తప్పులపై తప్పులు చేశారు. ఇకనైనా వారు మారకపోతే వారి ఉద్యోగాలకే ప్రమాదమని బొండా హెచ్చరించారు.

### మద్యం, డబ్బు పంపిణీ బాధ్యత రిషాంత్‌రెడ్డికి

ఎన్నికల్లో మద్యం, డబ్బును నేరుగా ఓటర్లకు పంపిణీ చేసే బాధ్యత ఐపీఎస్ అధికారి రిషాంత్‌రెడ్డి తీసుకున్నారు. ఇతను మంత్రి పెద్దిరెడ్డి బంధువు. ఈయన పుంగనూరులో తెలుగుదేశంవారిపై అనేక అక్రమ కేసులు పెట్టారు. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలను పాటిస్తూ.. పెద్దిరెడ్డి ఇంట్లో పాలేరులా పనిచేస్తున్నాడు. అన్ని నియోజకవర్గాలకు మనీ, మద్యాన్ని సరఫరాచేసే బాధ్యతలను తీసుకున్నాడు.

### అక్రమకేసులే లక్ష్యం

విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్‌లో ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పనిచేస్తున్న కొల్లి రఘురామిరెడ్డి.. ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఇటీవల మాజీమంత్రులు నారాయణ, ప్రత్తిపాటి పుల్లారావులపై అక్రమ కేసులు బనాయించాడు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడిని అర్థరాత్రి ఒంటిగంటకు అక్రమంగా అరెస్టుచేసిన ఘనుడు ఈ కొల్లి రఘురామిరెడ్డే. ఉన్న అధికారాలు చాలక చట్టాన్ని మార్చి అపరిమిత అధికారాలు ఇవ్వాలని కోరిన వ్యక్తి ఇతను. తెలుగుదేశం, జనసేన నాయకులను వేధించడమే ఈయన ప్రధాన లక్ష్యం. ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌పై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపించాడు. నెల్లూరులో మాజీ మంత్రి నారాయణ ఇంటిపై అర్థరాత్రుళ్లు పదిసార్లకు పైగా దాడులు చేశాడు. కొల్లి రఘురామిరెడ్డి, రిషాంత్‌రెడ్డిలు జాతీయ ఛానెళ్లలో ఎన్నికలపై వస్తున్న సర్వే నివేదికలు చూస్తున్నట్లు లేరు. ఐప్యాక్ ప్రశాంత్ కిశోర్ వైసీపీ ఘోరంగా ఓడిపోతుందని చెప్పారు. అయినా, వీరు జగన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఆదేశాలు పాటిస్తూ బరితెగించి వైసీపీ పార్టీకి వలంటీర్లులా పనిచేస్తున్నారని బొండా దుయ్యబట్టారు.



### ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు

అడిషనల్ ఎస్పీలైన నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలు ప్రతిపక్ష నాయకులు, ఎన్నికల సంఘం అధికారులు ఫోన్లను ట్యాప్ చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఇటీవల తెలంగాణలో ప్రతిపక్ష పార్టీ నాయకుల ఫోన్లు ట్యాప్ చేసి ప్రణీత్‌రెడ్డి అనే పోలీసు అధికారి అరెస్టు అయ్యి జైల్లో చిప్పకూడు తింటున్నాడు. తెలంగాణలో కేసీఆర్,ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి ఇద్దరూ పెగాసస్ అనే సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలుచేసి ప్రతిపక్ష పార్టీ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేయించారు. ఎన్నికల సంఘం అధికారుల ఫోన్లు కూడా ట్యాప్ చేస్తున్నారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్‌లు జరుగుతున్నాయని గతంలో సాక్షాత్తు మంత్రులు పెద్దిరెడ్డి(2022, మే 11న), గుడివాడ అమర్నాథ్ (2022, మార్చి 23న)లు బహిరంగంగానే చెప్పారు. వారు చెప్పిన వివరాలు పత్రికల్లో కూడా వచ్చాయి.

మంత్రులు పెద్దిరెడ్డి, గుడివాడ అమర్నాథ్ ఇచ్చిన స్టేట్మెంట్ల కంటే ఇంకా ఆధారాలు ఏం కావాలి? చట్టాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ పెద్దలు డబ్బు, మద్యం పంపిణీచేసి, దౌర్జన్యాలు చేసి, అక్రమ కేసులు బనాయించి ఎదో విధంగా ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. వై నాట్ 175 అనే నినాదం వెనక దాగి ఉన్న అర్థం ఇదేనా జగన్‌రెడ్డి? ఎన్నికల సంఘం అధికారుల ఫోన్లే ట్యాప్ చేస్తున్నారంటే ఈ రాష్ట్రంలో సామాన్యుడికి రక్షణ ఉందా? ఎన్నికల అధికారులతో సహా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, పురందేశ్వరి, ఇతర ప్రతిపక్ష నాయకుల ఫోన్లు ట్యాప్ చేస్తున్నారంటే ఈ రాష్ట్రం ఎటుపోతోందని బొండా ప్రశ్నించారు.

### విధుల నుండి తప్పించాలి

వైసీపీ వాలంటీర్లులా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు కూటమి నేతలందరం కలిసి స్వయంగా ఫిర్యాదుచేస్తాం. పశ్చిమ బెంగాల్‌లో రాజీవ్ కుమార్ అనే డీజీపీని తొలగించి ఆ స్థానంలో సంజీవ్ ముఖర్జీని కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన విషయం అందరికీ తెలిసిందే. అయినా తాడేపల్లి ప్యాలెస్ తాబేదార్లుగా పనిచేస్తున్న పోలీసు అధికారులకు కనువిప్పు కలగడం లేదు. రిషాంత్‌రెడ్డి, కొల్లి రఘురామిరెడ్డి, నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వేణు గోపాల్‌రెడ్డిలు కుల పిచ్చి, పార్టీ పిచ్చి, ప్రమోషన్ల పిచ్చి తో పనిచేస్తున్నారు.సివిల్ సర్వీసెస్‌లో ఉద్యోగం పొంది, రాజ్యాంగాన్ని, చట్టాన్ని అమలు చేస్తామని ప్రమాణం చేసిన వీరు వాటిని వదిలేసి వైసీపీ తీర్మానాలను అమలు చేస్తూ..రాష్ట్రాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలు వీరిపై విచారణ చేసి వెంటనే వీరిపై అనర్హత వేటు వేసి విధుల నుంచి తప్పించాలి. అవసరమైన పక్షంలో ఇతర రాష్ట్రాలలో పనిచేస్తున్నా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను రాష్ట్రానికి తీసుకొచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిపించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలపై ఉంది. అధికారులు తాడేపల్లి ప్యాలెస్ ఉచ్చులో పడొద్దు. ఎన్నో సంవత్సరాల సర్వీసు రికార్డులను పాడు చేసుకోవద్దు. 40 రోజుల తర్వాత జే-గ్యాంగ్ రాష్ట్రం విడిచి పారి పోబోతోంది. పోలీసు అధికారులు వైసీపీ నాయకుల ప్రభావానికి గుర్రై తమ పరిధికి మించి పనిచేస్తే దెబ్బతింటారని బొండా హెచ్చరించారు.

# వైసీపీకి గొడ్డలి గుర్తే సరైనది

## టీడీపీ నేత నాగుల్‌మీరా ఎద్దేవా

- మొన్న చాగలమర్రిలో ఇమామ్ హుస్సేన్‌పై..
- నిన్న గిద్దలూరులో గిరిజన యువకుడు మునయ్యపై గొడ్డలి వేటు
- అయిదేళ్ల జగన్ పాలనలో 600 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను బలితీసుకున్నారు
- వైసీపీ తొత్తులుగా పనిచేస్తున్న అధికారులను ఈసీ తక్షణమే తొలగించాలి



అమరావతి(చైతన్యరథం): ఎన్నికల సంఘం వైసీపీకి ఫ్యాన్ గుర్తును రద్దు చేసి గొడ్డలి గుర్తు కేటాయించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగూల్ మీరా ఎద్దేవా చేశారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత బాబాయిని గొడ్డలితో చంపిన వాళ్ల అధినాయకుల్ని వైసీపీకార్యకర్తలు ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. పవిత్ర రంజాన్‌మాసంలో మొన్న కర్నూలు జిల్లా చాగలమర్రిలో ఇమామ్ హుస్సేన్‌పై వైసీపీ కార్యకర్తల గొడ్డలితో దాడి చేసి చంపారు. నిన్న గిద్దలూరులో గిరిజన యువకుడు మునయ్యను గొడ్డలితో నరికి చంపారు. ఎన్నికల సంఘం వైసీపీకి ఫ్యాన్ గుర్తును రద్దు చేసి గొడ్డలి గుర్తు కేటాయించాలి. జగన్‌కి ఓట్లేసి గెలిపించిన పాపానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు దాడులు, హత్యలు రిటర్న్ గిఫ్ట్‌గా ఇస్తున్నారు. 5 ఏళ్ల వైసీపీ పాలనలో 600మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు హత్యకు గురయ్యారు. ఈ కేసుల్లో పోలీసులు ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు? పోలీసులు వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారు. వైసీపీకి తొత్తులుగా పనిచేస్తూ చట్ట ఉల్లంఘనకు పాల్పడిన అధికారుల పేర్లు మా నాయకుడు నారా లోకేశ్ రెడ్‌బుక్‌లో రాసుకున్నారు. మరో 50రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తుంది. తప్పు చేసిన ఏ అధికారినీ వదలేది లేదని నాగుల్‌మీరా హెచ్చరించారు.

### హత్యలు, దోపిడీల్లో నెంబర్ -1

చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే తప్ప రాష్ట్రాభివృద్ధి సాధ్యం కాదు. టీడీపీ పాలనలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెం.1 స్థానంలో ఉన్న ఏపీ నేడు వైసీపీ పాలనలో హత్యలు, దౌర్జన్యాలు, దోపిడీలలో నెంబర్-1 స్థానంలో ఉంది. దాచేపల్లిలో పట్టపగలు ముస్లిం యువకుడిపై వైసీపీ గూండాలు దాడిచేశారు. అల్లా.. అల్లా అని అరుస్తున్నా కనీసం జాలి లేకుండా కిరాతకంగా ప్రవర్తించారు. వైసీపీ పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఎప్పుడు పోలింగ్ డే వస్తుందా? చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేద్దామా అని ఎదురు చూస్తున్నారు. జగన్‌రెడ్డిలా గతంలో ఏ ముఖ్యమంత్రి వ్యవహరించలేదు.జగన్‌రెడ్డి మాయమాటలు మరోసారి ప్రజలు నమ్మొద్దు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లను నిర్వీర్యంచేసి యువతకు స్వయం ఉపాధి లేకుండా చేశారు. నాసిరకం మద్యం క్వార్టర్ బాటిల్ రూ. 200కి అమ్ముతూ పేదల ప్రాణాలు తీస్తున్నారని నాగుల్‌మీరా మండిపడ్డారు.

### వైసీపీ తొత్తులుగా అధికారులు

కొంతమంది ఎస్పీలు, ఉన్నాధితాదికారులు వైసీపీకి తొత్తులుగా పనిచేస్తున్నారు. తప్పులు చేసినా తప్పించుకోవచ్చనుకుంటున్నారేమో ఏ పుట్టలో దాక్కున్నా బయటకు లాక్కొచ్చి శిక్షిస్తాం. వైసీపీ కార్యకర్తలు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. రేపు ఓడిపోతే జగన్‌రెడ్డి ఈ రాష్ట్రం నుంచి పారిపోతాడు. మీ పరిస్థితి ఏంటో ఆలోచించుకోండి. వైసీపీకి తొత్తులుగా పనిచేస్తూ చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులను ఈసీ తక్షణమే తొలగించాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు. చంద్రబాబుని సీఎం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎన్డీఏ కూటమిదే విజయం అని నాగూల్ మీరా ధీమా వ్యక్తం చేశారు.

ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి రామాంజనేయులుపై

# వైసీపీ మూకల దాడి, కారు ధ్వంసం

గుంటూరు: ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ వైసీపీ ఎమ్మెల్యేల్లో ఓటమి భయం పెరిగిపోయి టీడీపీ నేతలపై దాడులకు దిగుతున్నారు. గుంటూరుజిల్లా ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి రామాంజనేయులుపై వైసీపీ అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్ అనుచరులు దాడి చేసి, ఆయన కారును ధ్వంజం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా వైకాపా నేతలు వాలంటీర్లకు కానుకలు ఇచ్చి ప్రలోభాలకు గురిచేస్తున్నారని రామాంజనేయులు ఆరోపించారు. మంగళవారం రాత్రి నుంచి వైకాపా నేత బలసాని కిరణ్ కుమార్ గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో వాలంటీర్లకు డబ్బులు, కానుకలు పంపిణీ చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, పరిశీలనకు అటువైపు వెళ్లగా వైకాపా కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని తెలిపారు. కారు అద్దాలు ధ్వంసం చేయడంతో పాటు తనపై దాడి చేశారని.. ఘటనపై ఫిర్యాదు చేసేందుకు బుధవారం ఉదయం నల్లపాడు పోలీస్ స్టేషనుకు వెళ్లామన్నారు. వైకాపా కార్యకర్తలు అక్కడికి చేరుకుని పోలీసుల సమక్షంలోనే మరో మారు ఘర్షణకు దిగారని వివరించారు. ఐదేళ్లుగా అధికార దుర్వినియోగం చేసిన వైకాపా నేతలు ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా అదే సంస్కృతి కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. వైకాపా, తెదేపా కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో నల్లపాడు పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు అతికష్టం మీద తెదేపా నేత రామాంజనేయులును అక్కడి నుంచి పంపించారు. ఆ తర్వాత కూడా వైకాపా శ్రేణులు స్టేషన్ ఆవరణలో హంగామా సృష్టించారు.



# సామాజిక న్యాయం గొంతుకోసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి

- సీమ, నెల్లూరులోని 62 సీట్లలో బీసీలకిచ్చింది 7 మాత్రమే
- మొత్తం సీట్లలో బీసీలకు ఇచ్చింది 41, సొంత వర్గానికి 49
- రిజర్వుసీట్లను ఎస్సీలకు ఇవ్వటం కూడా జగన్ రెడ్డి ఘనతగా చెప్పుకోవటం సిగ్గుచేటు
- ధ్వజమెత్తిన టీడీపీ నేత షరీఫ్

అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి ఎన్ని ఎత్తులు వేసినా, ఎన్ని కుయుక్తులు పన్నినా రాష్ట్రంలో అధికార మార్పిడికి ప్రజలు సిద్ధమైపోయారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ అన్నారు. ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి ప్రజల్ని మరోసారి మభ్యపెట్టి అధికారంలోకి రావడానికి జగన్‌రెడ్డి కుట్రలకు తెరలేపాడన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లుగా బీసీ సామాజిక వర్గాల పీకలు కోసిన జగన్ సామాజిక న్యాయం అంటూ కొత్త పల్లవి అందుకున్నాడని ధ్వజమెత్తారు. 50శాతానికి పైగా జనాభా ఉన్న బీసీలకు 41 సీట్లు మాత్రమే ఇచ్చిన జగన్‌రెడ్డి సామాజిక న్యాయం అనడం హాస్యాస్పదం. ఓడిపోయే సీట్లు మాత్రమే బీసీలకు ఇవ్వడమే సామాజిక న్యాయమా? రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో మొత్తం 62 ఎమ్మెల్యే సీట్లు ఉంటే.. 4శాతం కూడా జనాభా లేని తన వర్గానికి 42 సీట్లు ఇచ్చుకుని, సగానికి పైగా జనాభా ఉన్న బీసీలకు 7 సీట్లు ఇవ్వడం సామాజిక న్యాయమా? చివరికి రాజ్యాంగబద్ధంగా దళితులకు కేటాయించిన సీట్లను కూడా తన గొప్పగా చెప్పుకుంటున్నాడు. తన వల్లే వారికి సీట్లు దక్కాయని జగన్ చెప్పుకోవడం శోచనీయం. అవి రిజర్వ్ అయ్యాయి కాబట్టే దళితులకు ఇచ్చారు తప్ప.. లేకపోతే అవి కూడా సొంత వర్గం వారికే కట్టబెట్టుకునేవాడు. ఇలాంటి సామాజిక ద్రోహి.. సామాజిక న్యాయం గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రం మొత్తంలో బీసీలకు ఇచ్చింది 41సీట్లే. కానీ 4శాతం ఉన్న తన వర్గానికి 49సీట్లు ఇచ్చుకున్నాడు.



మరోవైపు జగన్‌రెడ్డి చేసిన రాజకీయ బదిలీల్లో అధికంగా బలైంది కూడా బడుగు, బలహీన వర్గాల వారే. ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా గెలిచిన బలహీనవర్గాలకు చెందిన 81 మందిని నియోజకవర్గాలు మార్చేశారు. కానీ తన వర్గానికి చెందిన వారి జోలికి వెళ్లకపోవడం ఏ విధమైన సామాజిక న్యాయమో జగన్‌రెడ్డి సమాధానం చెప్పి తీరాలి.

ఏడు పార్లమెంటు స్థానాల పరిధిలో ఒక్క బీసీకి కూడా సీటు ఇవ్వకపోవడమే నీ సామాజిక న్యాయమా? మంత్రివర్గంలో బీసీలకు అవకాశం ఇచ్చానంటున్న జగన్‌రెడ్డి.. ఏ బీసీ మంత్రి అయినా స్వతంత్రంగా తన శాఖపై సమీక్షించే అవకాశం ఉందా? సొంతవర్గానికి చెందిన ఐదుగురు పెత్తందార్లకు రాష్ట్రాన్ని కట్టబెట్టి.. బడుగు బలహీన వర్గాలపై పెత్తనం చెలాయించారు. టీటీడీ, ఏపీఐఐసీ, ఆర్టీసీ లాంటి రాష్ట్ర స్థాయి సంస్థల చైర్మన్ పదవిని బడుగు, బలహీన వర్గాలకు ఎందుకు ఇవ్వలేదు? సలహాదారులుగా, వీసీలుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు పనికిరారా? సలహాదారులుగా బీసీలు పనికిరారని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం వివక్ష కాదా? వైసీపీ ఓడిపోవడం తప్పదని తెలిసిన చోట్ల బీసీలకు సీట్లిచ్చి, వారిని ఉద్ధరించానని చెప్పుకోవడానికి సిగ్గుపడాలి. ఎన్ని కుట్రలు చేసినా, కుయుక్తులు పన్నినా.. జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారనే విషయం గుర్తుంచుకోవాలని షరీఫ్ హెచ్చరించారు.

---

ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి రామాంజనేయులుపై

## వైసీపీ గూండాల దాడి హేయం

- ఎన్నికల నియమావళిని పాటించాలని చెప్పడం తప్పా?
- వైసీపీ నాయకులు మూల్యం చెల్లించుకుంటారు
- టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్ హెచ్చరిక



అమరావతి (చైతన్యరథం): ప్రత్తిపాడు తెదేపా అభ్యర్థి రామాంజనేయులుపై వైసీపీ అభ్యర్థి బాలసాని కిరణ్ కుమార్ తన రౌడీలను పంపి దాడి చేయించడం అత్యంత హేయమని తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోదూరి అఖిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా వాలంటీర్లను యథేచ్ఛగా ప్రలోభాలకు గురిచేయడాన్ని నిరోధించాలని ప్రయత్నించడమే తెదేపా అభ్యర్థి రామాంజనేయులు చేసిన తప్పా అని ప్రశ్నించారు. వైకాపా అభ్యర్థి బాలసాని కిరణ్‌కుమార్ పట్టపగలే పెదనందిపాడుకు చెందిన వాలంటీర్లతో తన ఇంట్లో సమావేశం జరపడం తప్పు కాదా? రామాంజనేయులు వాహనం ధ్వంసం చేసి ఆయనపై, తెదేపా కార్యకర్తలపై దాడి చేయడం దుర్మార్గం. వైకాపా నాయకులు వాలంటీర్లను తమ రాజకీయ స్వప్రయోజనాల కోసం బలిపెడుతున్నారు. కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలంలోని మొసలపల్లిలో వలంటీర్లతో జగన్ కు జై కొట్టించి వారిని బలిచేశారు. ఎన్నికల నియమావళిని పట్టించుకోవద్దంటూ వైకాపా నాయకులే వాలంటీర్లతో మీటింగులు పెట్టి రెచ్చగొడుతున్నారు. కోడ్ అతిక్రమించొద్దని చెప్పిన ప్రతిపక్ష నాయకులపై మాత్రం దాడులు చేస్తున్నారు.

ఈ నెల 16న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తరువాత టీడీపీ సానుభూతిపరులపై వైకాపా దాడులు పెరిగిపోయాయి. మార్చి 18 రాత్రి పల్నాడులో టీడీపీ నాయకుడు వీర్ల సురేష్ కారును తగులబెట్టారు. చీదిగుమ్మల గ్రామంలో ఓ ఇంటిపై వైసీపీ జెండా ఎగురవేయలేదని ఆ కుటుంబ సభ్యులపై వైకాపా గూండాలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. చిలకలూరి పేట సభకు జనాన్ని తీసుకెళ్లాడని ప్రకాశం జిల్లా, గిద్దలూరు, గడికోటకు చెందిన మునియ్య అనే యానాది కులానికి చెందిన గిరిజనుడిని అతి దారుణంగా గొడ్డళ్లతో నరికి చంపారు. ఎన్నికల సంఘం అన్నీ గమనిస్తూనే ఉంది. ఎన్నికల నియమావళిని అతిక్రమించడం అంటే రాజ్యాంగ వ్యవస్థలను అపహాస్యం చేయడమే. రామాంజనేయులుపై దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అధికారం మదంతో రెచ్చిపోయి తాడేపల్లి ప్యాలెస్ ప్రలోభాలకు లొంగి పోయి టీడీపీ నేతలపై దాడులకు దిగితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని వైకాపా నాయకులు, అధికారులు గుర్తించుకోవాలి. అధికారం శాశ్వతం కాదు. చర్యకు ప్రతి చర్య తప్పక ఉంటుందని అఖిల్ హెచ్చరించారు.

---

## బొప్పూడి సభలో భద్రతా వైఫల్యానికి పోలీసులదే బాధ్యత

- బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలి
- అధికారపార్టీకి ఊడిగం చేస్తున్న కొందరు ఐపీఎస్‌లు
- తెలుగురైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శ

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో కొందరు పోలీసు అధికారులు నిజాయితీగా విధులు నిర్వర్తించకుండా జగన్‌రెడ్డి బానిసల మాదిరిగా పనిచేస్తున్నారని తెలుగురైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాక్షాత్తూ ప్రధాని పాల్గొన్న సభలోనే భద్రతా వైఫల్యం చోటుచేసుకోవటానికి పూర్తి బాధ్యత పోలీసులదేనన్నారు. గత 5 సంవత్సరాలుగా రాష్ట్రంలో నడుస్తున్న దుర్మార్గ పాలనను అంతమొందించేందుకు ప్రజలందరూ కంకణబద్ధులు కావాలని దిశానిర్దేశం చేసేందుకు ప్రధాని నరేంద్రమోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో జరిగిన ప్రజాగళం సభకు హాజరయ్యారు. లక్షలాదిమంది హాజరైన ఆ సభను భగ్నం చేసేందుకు కొందరు పోలీసు అధికారులు కుట్రపూరితంగా వ్యవహరించారు.

దేశ ప్రధాని పాల్గొన్న బహిరంగ సభలో అడుగడుగునా ఇబ్బందులు కలిగించారు.ఇది ఒక కుట్రపూరితమైన చర్యగా కన్పిస్తోంది. అసలు రాష్ట్రంలో పోలీసులు శాంతి, భద్రతల విధులు నిర్వహిస్తున్నారా? జగన్మోహన్‌రెడ్డి అనుయాయులుగా పని చేస్తున్నారా అనే సందేహంవస్తోంది. 300 ఎకరాల స్థలంలో సభను ఏర్పాటుచేసి 100 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాటు చేసి, లక్షలాది మంది ప్రజలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లుచేస్తే, పేరుకు మాత్రం పోలీసు యంత్రాంగం అన్ని విధాలుగా సహకరిస్తున్నట్లు టీవీల్లో ఊదరగొట్టారు తప్ప ఆచరణలో పూర్తిగా విఫలమయ్యారని మర్రెడ్డి విమర్శించారు.

### అడుగడుగునా నిర్లక్ష్యమే..

గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రం అవినీతితో నిండిపోయింది.. మంత్రులు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారు. రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్, ప్రజల సంపద, ప్రభుత్వ సంపద ఏ విధంగా దోచుకుంటున్నారో ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రధాని మంత్రి ఈ సభలో పాల్గొంటే పోలీసులు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారు. సభలో ప్రధాన మంత్రి, చంద్రబాబు మాట్లాడే సమయంలో మైక్‌కు అంతరాయం కలిగించారు. ఈ అరాచకపాలనే కొనసాగితే రాష్ట్రంలో ప్రజల పరిస్థితి ఏమిటి? రాష్టంలో జరుగుతున్న అరాచకాలు బయటకువస్తాయనే ఉద్దేశంతోనే సభకు అంతరాయాలు కలిగించారు. గతంలో పంజాబ్‌లో ప్రధాని పర్యటన సందర్భంగా భద్రతా వైఫల్యం జరిగితే వెంటనే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకున్నారు.బొప్పూడి సభ జరిగి నాలుగు రోజులు అవుతోంది. భద్రతా వైఫల్యానికి కారణమేమిటో తేల్చారా? పల్నాడు జిల్లా ఎస్పీ, డీఐజీలపై డీజీపీ ఏం చర్యలు తీసుకున్నారని మర్రెడ్డి ప్రశ్నించారు.

### అసమర్థతా, కుట్రా?

ఈ రాష్ట్ర పోలీసు యంత్రాగం చేతగానితనం వల్ల భద్రతా వైఫల్యం తలెత్తిందా, లేక జగన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం కుట్రపూరితంగా వ్యవహరించారా అనే విషయం తేలాలి.



గత ఐదు సంవత్సరాలుగా ప్రతిపక్ష పార్టీలపైన పోలీసులు దమనకాండ సాగిస్తున్నారు. అధికార పార్టీలు ఎన్ని దౌర్జన్యాలు, అరాచకాలు, హత్యలు, అఘాయిత్యాలు చేసినా వాళ్లపైన ఎలాంటి చర్యలు ఉండటం లేదు. పోలీసులు, కొంతమంది అధికారులు కూడా నేరగాళ్లకే వత్తాసు పలుకుతున్నారు. గతంలో పల్నాడు జిల్లాలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బాలకోటిని తుపాకీతో కాల్చితే.. పార్టీల మధ్య అంతర్గత విభేదాల వల్ల జరిగింది అని కేసును తప్పించేందుకు అప్పటి ఎస్పీ ప్రయత్నించారు. పల్నాడు జిల్లాలో బీసీలపై జరుగుతున్న హత్యాకాండకు కారణం.. నేరస్థులకు పోలీసులు కొమ్ము కాయడమే. పోలీసులు రాష్ట్రాన్ని కాపాడే రక్షకులా లేక వైసీపీ పార్టీ కార్యకర్తలా? గత ఐదు సంవత్సరాలుగా జగన్మోహన్‌రెడ్డి మెప్పు కోసమో, పై అధికారుల మెప్పు కోసమో పనిచేశారు. సాధారణ ఎన్నికల కోడ్ వచ్చింది కనీసం ఇప్పటికైనా పార్టీ కోసం పనిచేయడం మానేసి రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం పనిచేయాలని మర్రెడ్డి హితవు పలికారు.

---

## బీసీ యువకులపై వైసీపీ ఎమ్మెల్యే అనుచరుల దాడి

ఏలూరు: రాష్ట్రంలో వైసీపీ ఎమ్మెల్యేల అరాచకాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. తాజాగా దెందులూరులో బీసీ యువకులపై వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అనుచరులు భౌతిక దాడికి పాల్పడ్డారు. దెందులూరు మండలం తిమ్మన్న గూడెంలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా గ్రామ కూడలిలో ఉన్న బెంచ్‌పై పలువురు యువ కులు కూర్చున్నారు. వాహనంలో వెళ్తున్న అబ్బయ్య చౌదరి.. వారిని చూసి చెయ్యి ఊపారు. యువకులు సైతం తిరిగి చెయ్యి ఊపుతూ అభివాదం



చేశారు. ఇక్కడే అసలు పంచాయితీ మొదలైంది. ఒక ఎమ్మెల్యేకి కూర్చుని చెయ్యి ఊపుతావా? లేచి నిలబడటం తెలియదా?అంటూ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, ఆయన అనుచరులు సదరు యువకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

వాహనాలు ఆపి మరీ, బెంచి మీద ఉన్న యువకులపై వైసీపీ నాయకులు ఒక్కసారిగా మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో పిప్పర దుర్గా ప్రసాద్ అనే యువకుడికి తీవ్రగాయాలు అయ్యాయి.వెంటనే అతన్ని ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు.

దాడిని వీడియో తీస్తున్న కంచర్ల వెంకటేశ్వరయాదవ్ అనే యువకుడి ఫోన్ లాక్కుని ధ్వంసం చేశారు. కాగా, ఎమ్మెల్యే అనుచరుల తీరుపై బీసీ సామాజికవర్గం నేతలు, టీడీపీ నాయకుల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## టూకీగా..

### పంపిణీకి చీరలు సిద్ధం చేసిన అంబటి

- స్వాధీనం చేసుకున్న అధికారులు



సత్తెనపల్లి: ఓటర్లను ఆకర్షించేందుకు మంత్రి అంబటి రాంబాబు తాయిలాలకు తెరలేపారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో బుధవారం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు దాదాపు 3 వేల చీరలు స్వాధీనం చేసుకున్నారు. మంత్రి అంబటి రాంబాబు ప్రధాన అనుచరుడు విజయభాస్కర్‌రెడ్డికి చెందిన కేవీఆర్ మార్ట్‌లో ఓటర్లకు పంచేందుకు చీరలు సిద్ధంగా ఉంచారని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు అందింది. వెంటనే స్పందించిన అధికారులు ఘటనా స్థలికి చేరుకుని చీరలు స్వాధీనం చేసుకున్నారు. విషయం తెలిసి అక్కడికి చేరుకున్న తెదేపా నాయకులతో వైకాపా నాయకులు వాగ్వాదానికి దిగారు. పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను చెదరగొట్టారు.

### వైసీపీ ఎమ్మెల్యేపై కేసు

ప్రొద్దుటూరు: కడప జిల్లా ప్రొద్దుటూరు వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిపై కేసు నమోదైంది. ఆయనపై ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. శివప్రసాదరెడ్డి అనుమతి లేకుండా ఎన్నికల ప్రచారం చేసినట్టు గుర్తించారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే కోడ్ ఉల్లంఘించారని పోలీసులకు ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. అదే సమయంలో, వైసీపీ కౌన్సిలర్ రమాదేవి, ఆమె కుమారుడు సురేశ్ పై కూడా కేసు నమోదైంది.

### వృద్ధుడిపై ఎస్ఐ దాడి

బాపట్ల జిల్లా బల్లికురవలో ఓ పోలీస్ అధికారి రెచ్చిపోయాడు. ఓ వృద్ధుడిపై దౌర్జన్యం చేశాడు. శానంపూడి హనుమంతరావు అనే వృద్ధుడిపై బల్లికురవ ఎస్ఐ శివనాగిరెడ్డి దాడి చేశాడు. హనుమంతరావు బల్లికురవలో బడ్డీకొట్టు నడుపుకుంటున్నాడు. అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని ఆరోపిస్తూ ఎస్ఐ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. బడ్డీకొట్టులో నీళ్లు, పల్లీలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నట్లు హనుమంతరావు తెలిపాడు. టీడీపీ సానుభూతి పరుడు అనే కారణంతో ఎస్ఐ దాడిచేసినట్లు తెలుస్తోంది. అయితే పోలీసుల తనిఖీల్లో మద్యం దొరకలేదని చెబుతున్నారు. కేవలం టీడీపీ సానుభూతి పరుడనే కారణంతో ఎస్ఐ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడని టీడీపీ శ్రేణులు ఆరోపించారు.

### గల్లా ఎన్నికపై పిటిషన్ కొట్టివేత

అమరావతి: గుంటూరు టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ ఎన్నిక చెల్లదన్న పిటిషన్‌ను హైకోర్టు బుధవారం కొట్టివేసింది. 2019 ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో అక్రమాలు జరిగాయంటూ గల్లాపై పోటీచేసి ఓటమి పాలయిన మోదుగుల వేణుగోపాలరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రీ కౌంటింగ్ సరిగా చేయలేదని మోదుగుల తన పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌పై ఐదేళ్ల నుంచి హైకోర్టులో విచారణ జరగగా, బుధవారం మోదుగుల దాఖలు పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.

## వైసీపీ అనుకూల అధికారులను

# ఎన్నికల విధుల నుండి తప్పించాలి

- మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొన్న అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలి
- వైసీపీకి పనిచేయకుండా వాలంటీర్లను కట్టడి చేయాలి
- సోషల్ మీడియాలో దుష్ప్రచారం అడ్డుకోవాలి
- సీఈఓకు తెదేపా సీనియర్ నేత షరీఫ్ లేఖలు



అమరావతి (చైతన్యరథం): అధికార వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్న పోలీసు, ఇతర విభాగాల అధికారులను ఎన్నికల విధుల నుండి తప్పించాలని, వేరే ప్రాంతాలకు బదిలీ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)ను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ కోరారు. అదేవిధంగా ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా మత పరమైన కార్యక్రమాల్లో పాల్గొన్న వైసీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్న వాలంటీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య శాఖలో పలు పత్రాలపై ఇప్పటికీ కనిపిస్తున్న ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి పేరును తొలగించాలని కోరుతూ సీఈఓకు షరీఫ్ వేరువేరుగా లేఖలు రాశారు.

#### అనపర్తి డిప్యూటీ తహసీల్దార్‌ను తప్పించండి

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి డిప్యూటీ తహసీల్దార్ వైకాపా పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని షరీఫ్ తెలిపారు. గతంలో తెదేపా ఇంచార్జ్ ఎన్ రామకృష్ణారెడ్డి ఫిర్యాదుతో ఆయనను రంగంపేట మండలానికి బదిలీ చేశారు. అయినప్పటికీ అనపర్తి ఎలక్షన్ కంట్రోల్ రూమ్ ఇంఛార్జ్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. వైకాపాతో అంట కాగుతున్న డిప్యూటీ తాహాసిల్దార్ నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తిస్తారనే నమ్మకం లేదు. కావున డిప్యూటీ తాహాసిల్దార్‌ను ఎన్నికల విధుల నుంచి తప్పించాలని షరీఫ్ కోరారు.

#### డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్‌ను బదిలీ చేయాలి

అన్నమయ్య జిల్లాకు చెందిన డీఆర్డీఏ ప్రాజెక్టు డైరక్టర్ బీ సత్యనారాయణ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ బీమా, వైఎస్సార్ పెన్షన్, ఈబీసీ నేస్తం పథక లబ్ధిదారులను ప్రలోభాలకు గురిచేస్తున్నాడు. సత్యనారాయణపై రాయచోటి అసెంబ్లీ తెదేపా అభ్యర్థి రామప్రసాద్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. సత్యనారాయణకు ప్రాజెక్టు డైరక్టర్‌గా కొనసాగేందుకు తగిన అర్హతలు లేవు. అన్నమయ్య జిల్లా వైకాపా ఎమ్మెల్యేల ప్రోద్బలంతో ఇంఛార్జ్‌గా ప్రాజెక్టు డైరక్టర్ హోదాలో కొనసాగుతున్నారు. నిష్పక్షపాత ఎన్నికలు జరగాలంటే కడప, అన్నమయ్య జిల్లాల నుంచి సత్యనారాయణను బదిలీ చేయాలని షరీఫ్ కోరారు.

#### వేరే జిల్లాలకు బదిలీ చేయాలి

చిత్తూరు ఏసీబీ డీఎస్పీగా ఉన్న ఎన్ సుధాకర్‌రెడ్డిని చిత్తూరు జిల్లా నుంచి బదిలీచేసి వేరే జిల్లాకు మార్చాలి. చిత్తూరుజిల్లాలో పనిచేస్తున్న గంగిరెడ్డి అనే సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను వేరే జిల్లాకు బదిలీచేయాలని షరీఫ్ కోరారు.

#### మతపరమైన కార్యక్రమాల్లో అభ్యర్థులు

గిద్దలూరు వైకాపా అభ్యర్థి గుడిమెట్ల గ్రామపెద్దలతో రామాపురం సిద్ధ భీమేశ్వరస్వామి ఆలయంలో సమావేశం పెట్టారు.దేవాలయ ప్రాంగణాన్ని రాజకీయ సమావేశాలకు వాడుకోవడం తీవ్ర అభ్యంతరకరం.
జమ్మలమడుగు వైకాపా ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి ముద్దనూరుగ్రామంలో కొండదారమలయం దేవాలయభూమి పూజ చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా మత సంబంధిత కార్యక్రమాలు నిర్వహించడం అంటే ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘించడమే. తగిన చర్యలు తీసుకోవాలని షరీఫ్ విజ్ఞప్తి చేశారు.

#### దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

సామాజిక మాధ్యమాల్లో నరేంద్రమోదీ, చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్‌లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వీరిపై సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న పోస్టింగులు సాధారణ సమయాల్లోనే తీవ్ర అభ్యంతరకరం. ఎన్నికలకోడ్ అమల్లో ఉన్న ప్రస్తుత సమయంలో సామాజిక మాధ్యమాల్లో వైకాపా సానుభూతిపరులు చేస్తున్న దుష్ప్రచారం వైఎస్ జగన్‌రెడ్డి క్రిమినల్ మనస్తత్వానికి నిదర్శనం. దుష్ప్రచారానికి కారకులైన జగన్‌రెడ్డి, ఇతరులపై ఐపీసీ సెక్షన్ 499, 500, 469 ప్రకారం కేసులు నమోదు చేయించాలని షరీఫ్ కోరారు.

#### వాలంటీర్లపై కఠినచర్యలు తీసుకోవాలి

వైకాపా తరపున వాలంటీర్లు పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని బహుమతులు పంచుతున్నారు. కుప్పం, గంగాధర నెల్లూరు, పుంగనూరు, పాత పట్నం, ఆత్మకూరు, కనిగిరి, మార్కాపురం నియోజక వర్గాల్లో వాలంటీర్లు అధికారపార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. గడపగడపకువెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయయాలని వాలంటీర్లు ప్రచారం చేస్తున్నారు. వీరిపై స్థానిక నాయకులు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్నికల సంఘం చెబుతున్నా బేఖాతరు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్ల పూర్తి వివరాలతో సీఈఓకు షరీఫ్ ఫిర్యాదు చేశారు.

#### ఎస్ఐను బదిలీ చేయాలి

రాయచోటి అర్బన్ ఎస్సై సుధాకర్‌రెడ్డి వైసీపీ ఎమ్మెల్యేతో చేతుకు కలిపి ఆపార్టీకి మద్దతుగా వ్యవహరిస్తున్నాడు. గతంలో ఇతనిపై తెదేపా అభ్యర్థి రాం ప్రసాద్‌రెడ్డి కూడా ఫిర్యాదుచేశారు. అతన్ని వెంటనే రాయచోటి అర్బన్ నుంచి బదిలీ చేయాలని షరీఫ్ కోరారు.

#### పాతుకుపోయిన వారిని బదిలీ చేయాలి

ప్రకాశంజిల్లాలో ఎప్పటినుంచో విధులు నిర్వహిస్తున్న 15 మంది అధికారులను బదిలీ చేయాలి. ప్రకాశం జిల్లాలో కొంతమంది అధికారులు 3 ఏళ్ల నుంచి ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికల సంబంధిత విధుల్లో వారి ప్రమేయం ఎన్నికల ప్రక్రియలో ఓటర్లను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు వారిని వెంటనే జిల్లా నుంచి బదిలీ చేయాలి.లేదంటే ఎన్నికల కార్యకలాపాల్లో వారు పాల్గొనకుండా ఆదేశాలు ఇవ్వాలని షరీఫ్ కోరారు.

#### జగన్ పేరు తొలగించాలి

ఆరోగ్యసురక్ష పత్రాలమీద "జగనన్న" అనే పేరు ఇంకా కొనసాగుతూనే ఉంది. గ్రామాల్లోని క్లినిక్‌లపై కూడా "వైఎస్ఆర్ విలేజ్‌క్లినిక్" పేరు కొనసాగుతోంది. ఆరోగ్య శాఖ అధికారిక పత్రాలపై "జగనన్న","వైఎస్ఆర్" పేర్లను తొలగించాలి. ఈ మేరకు ఆరోగ్య శాఖకు ఆదేశాలు జారీ చేయాలని సీఈఓను షరీఫ్ అభ్యర్థించారు.

# రోజు రోజుకూ శృతిమించుతున్న అధికారపార్టీ ఆగడాలు

- గల్ఫ్ టీడీపీ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ

ఏపీలో అధికారపార్టీ ఆగడాలు రోజు, రోజుకూ శృతిమించిపోతున్నాయి. ప్రశ్నించే వారిని వేధించడం, అణచివేయడమే లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రతిపక్షాన్ని, నచ్చని మీడియాను అణచివేత కోసమే అధికారంలోకి వచ్చినట్లు కనిపిస్తుంది తప్ప, అభివృద్ధి కోసం వచ్చినట్లు లేదు. పాలనా వైఫల్యాలను, అక్రమాలను దాచిపెట్టి జనాన్ని కుడి, ఎడమల దగా చెయ్యాలన్న దురుద్దేశ్యంతో ఏబీఎన్, టీవీ 5 చానల్స్‌పై అక్రమ కేసులు బనాయించారు. ఈ ధోరణిని అరికట్టలేకపోతే ప్రజాస్వామ్య మనుగడ పెను ప్రమాదంలో పడటం ఖాయం. తప్పును తప్పుగా చెప్పకూడదు, చూపకూడదు అంటే ఇక ప్రజాస్వామ్యం ఎందుకు?. మీరు ఏం చేసినా నోరు ఎత్తవద్దని హుకూం జారీ చేస్తే మీడియా చేతులు కట్టుకుని నిలబడలా? నిజాలు ప్రజల ముందుంచడం మీడియాది నేరమా? ప్రభుత్వ వైఫల్యాలు లేనప్పుడు, తెరవెనుక లావాదేవీలు లేనప్పుడు మీడియా అంటే అసహనం ఎందుకు? ఒకవైపు నాది పారదర్శక ప్రభుత్వం అంటూ బాకాలూదుతూ... మరోవైపు రహస్యాలు ఎందుకు? మీడియా నోరు, కళ్ళుచెవులు మూస్తే ప్రజలకు దిక్కెవ్వరు? అంతా బ్రహ్మాండం అని చెప్పుకుంటున్నవారు మీడియాకు ఎందుకు భయపడుతున్నారు? ప్రభుత్వంలో జరుగుతున్నది ప్రజలకు తెలియకుండా దాచిపెట్టాలని చూడటం సమర్ధనీయమా?. రాజకీయ ప్రయోజనాల కోసం రూ.1,246 కోట్ల విలువైన మీడియా సామ్రాజ్యం స్థాపించి నచ్చని పత్రికలపై, ప్రతిపక్షంపై మీరు విషం కక్కువచ్చు. మీ సొంత మీడియాలో నిరాధారా ఆరోపణలతో కథనాలు రాయవచ్చు... చూపవచ్చు. కానీ ప్రభుత్వంలో జరుగుతున్న తప్పులను, అక్రమాలను, అసమర్ధతను ఇతర మీడియా సంస్థలు రాయకూడదు. చూపకూడదా ? టీవీ చానల్స్ ప్రజాహితం కోసం, ప్రజల్ని చైతన్యం చేయడం కోసం పనిచేస్తాయి. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తే పుట్టగతులు ఉండవనే విషయాన్ని పాలకులు గుర్తించాలి. అన్యాయాలకు, అవినీతికి, చేతకానితనానికి భజన చేయడానికి మీడియా మీగడిలో బానిస కాదుకదా? ఏది ఏమైనా అసమర్ధ పాలనతో మసక బారిన ప్రతిష్టను కాపాడుకోవడానికి, రాష్ట్రాన్నిఅధోగతిపాలు చేసిన పాపం తనకు చుట్టుకోకుండా వుండేందుకు ప్రజల కళ్ళకు గంతలుకట్టడానికి జగన్ ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులపైకి ఏసిబిని, సిఐడిని ఉసిగొల్పుతూ, మీడియాపై రాజద్రోహం వంటి కేసులు



బనాయిస్తుంది. ప్రతీకార రాజకీయంపై చూపిస్తున్న పట్టుదల రాష్ట్రాభివృద్ధిపై, ప్రజా ప్రయోజనాలు నెరవేర్చడం చూపడం లేదు. ప్రజాస్వామ్యాన్ని, పౌరహక్కులను హరించే విధంగా నిరంకుశ పాలన సాగిస్తున్నారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### జయము! భయము!!

[illegible]

## మాటకు మాట



**నరేంద్రమోదీ భజన చేసేందుకు టీడీపీ, జనసేన సిద్ధమయ్యాయి: కేశినేని నాని**



[illegible]

# జిత్తులు సాగవులే జగన్

**రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో, అభివృద్ధిపథంలో ప్రజలు అనుకూలంగా ఉన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ మోసాలన్నీ ప్రజలకు అర్థమయ్యాయి. ప్రజలు ఒకసారి మోసపోతారు ఉంటారు, పదే పదే మోసపోరు. మాయల ఫకీరుగా రాష్ట్రాన్ని రక్షించుకోవాలనే ఆంధ్రప్రదేశ్ ఎప్పటికీ కోలుకోలేదు. జగన్‌రెడ్డి ప్రభుత్వ కపటనాటకాలను ప్రజలు గ్రహించారు. పాలన ప్రజాకంటకంగా మారినప్పుడు పాలకుడికి వ్యతిరేకంగా బాధితులంతా ఏకమవుతారు. మాయల పాలనను అంతమొందించడానికి ప్రజలంతా ఏకమవుతున్నారు. ప్రభుత్వ దేవుడు అంతా చూస్తున్నాడని అనేక సందర్భాల్లో జగన్ చెప్పుతుంటారు. నిజమే, దేవుడు చూస్తున్నాడు. ఆయన చేసిన ఘోర పాపాల నుంచి ఆయనని ఆ దేవుడు కూడా రక్షించలేడు.**

[illegible]



[illegible]

-నీరుకొండ ప్రసాద్

**ప్రభుత్వ సంపదనే కొల్లగొట్టి అపర కుబేరుడిగా, పారిశ్రామికవేత్తగా, పత్రికాధిపతిగా ఫ్యాక్షన్ జగన్ -ప్రజలకు మంచి చేస్తున్నానంటూ పదేపదే ఊదరగొడుతున్నారు. ప్రజలకు అంత మంచి చేసిన నాయకుడే అయితే.. ఎంతమంది కలిసి ఎన్నికల్లో పోటీ చేసినా, ఎవరు ఎవరితో పొత్తులు పెట్టుకొన్నా ఎందుకు అభద్రతాభావం? ఎందుకంత భయం. మంచి చేసివుంటే ప్రజలు ఎన్నుకుంటారు కదా? ఇష్టానుసారం మూడు పార్టీల పొత్తులపై నోరు పారేసుకోవడం ఎందుకు?**

చైతన్యరథం

# మహిళలను అన్నిరంగాల్లో ముందుకు నడిపించే విజనరీ లీడర్ చంద్రబాబు

**- ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు**

**విజయనగరం (చైతన్యరథం):** మహిళలకు రక్షణ కల్పించి వారిని అన్ని రంగాలలో ముందుకు నడిపించే విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడేనని శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచన మేరకు తెలుగు మహిళా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 8వ, 28వ, 29వ డివిజన్‌లలో "డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం" నిర్వహించారు. అదితి విజయలక్ష్మీ మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీని స్థాపించిన తరువాతే మహిళలకు గుర్తింపు వచ్చిందని, మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారని, చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం, తరువాత శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేసారని, గ్యాస్ కనెక్షన్లు వంటివి ఇచ్చారని తెలిపారు. ఇటీవల అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం జనసేన పార్టీ లు ఉమ్మడిగా ప్రకటించిన "కలలకు రెక్కలు" అనే సరికొత్త పథకం గురించి చెబుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం



ఈ పథకం ప్రధాన లక్ష్యం అని వివరించారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు వంటివి విపరీతంగా పెరిగాయని, మహిళలకు రక్షణ కల్పించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. అందుచేత మహిళలకు రక్షణ కల్పించి వారిని అన్ని రంగాలలో ముందుకు నడిపించే విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుకి మీరంతా మద్దతు తెలుపుతూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని మహిళలందరికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా కమిటీ సభ్యులు సువ్వారి అనురాధ బేగం, పత్తిగిల్లి సూర్యకుమారి, కంది శమంతకమణి, పద్మలత, రౌతు పద్మ, చింతల వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాక్షస రాజ్యాన్ని తలపిస్తున్న జగన్ పాలన

**- మండిపడ్డ టీడీపీ నేత తోయక జగదీశ్వరి**

**కురుపాం (చైతన్యరథం):** జగన్ పాలన రాక్షస రాజ్యాన్ని తలపిస్తూ గత ఐదేళ్లుగా రావణ కాష్టంలా తయారైందని టీడీపీ నేత తోయక జగదీశ్వరి వ్యాఖ్యానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎక్కడ చూసిన అరాచక పాలన సాగుతుందన్నారు. సైకో పాలన సైకిల్ పాలన రావాలని ఆమె కోరారు. బుధవారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ ఆధ్వర్యంలో, మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు చేతులు మీదుగా తెలుగుదేశంపార్టీ కార్యాలయం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా కురుపాం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రం కోసం, దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసి ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడిన చంద్రబాబుని సైతం సైకో జగన్ అనేక ఇబ్బందులకు గురి చేశారని టీడీపీ నేత జగదీశ్వరి వ్యాఖ్యానించారు. చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని 20 ఏళ్ల ముందుకు తీసుకువెళ్తే జగన్ లాంటి క్రిమినల్‌ని ప్రజలు ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లారని మండిపడ్డారు. టీడీపీపై ఎన్ని అక్రమ కేసులు, దాడులు చేసిన రాబోయే రోజుల్లో టీడీపీ గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కూటమి అధికారంతోనే రాష్ట్రం సుభిక్షం



**- విస్తృత స్థాయి సమావేశంలో కొండబాబు**

**కాకినాడ (చైతన్యరథం):** తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెదేపా కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు బుధవారం కొండబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ శ్రేణులతో తెలుగుదేశం పార్టీ కాకినాడ సిటీ నియోజకవర్గ ఎన్నికల సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విధ్వంసకర, అవినీతి, అరాచక, డ్రగ్స్, గంజాయి, రౌడీ గుండాల పాలన నుండి మన కాకినాడను మనం కాపాడుకోవాల్సిన అవశ్యకత నేడు కాకినాడ నగర ప్రజలకు ఎంతైనా ఉందని, అక్రమ సంపాదన కోసం కాకినాడ నగరాన్ని గంజాయి నగరంగా మార్చి యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని, వైసిపి ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే అట్టడుగు స్థాయికి, వినాశనంలో ప్రథమ స్థాయికి చేరుకుందని, నేడు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి గెలుపు చారిత్మాక అవసరం నెలకొందని, యువత భవిష్యత్తు, నవ్యాంధ్ర పురోగతికి తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడం చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం అవశ్యమని, రాబోయే తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వంలో చంద్రన్న బీమా ద్వారా ప్రతి పేదవాడికి రూ.10 లక్షలు, పెళ్లి కానుక కింద రూ.లక్ష రూపాయలు అందిండం, యువత స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేసేలా చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటింటికెళ్లి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవశ్యకతను, తెలుగుదేశం కూటమి అందించు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రతీ ఓటరుకు వివరించాలని కోరారు.

## పుల్లలచెరువు మండల వైసీపీకి షాక్

**- ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల సొంత గ్రామం నుండి భారీ వలసలు**

**యర్రగొండపాలెం (చైతన్యరథం):** పుల్లలచెరువు మండలం వెంకటరెడ్డి పల్లి గ్రామంలో టీడీపీ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, గొగి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 60 వైసీపీ కుటుంబాలు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టిడిపిలో చేరారు. వీరిని ఎరిక్షన్



బాబు పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ వంటెద్దు పోకడలు నచ్చక, పెత్తందారు వ్యవస్థ ఎక్కువ అయ్యి పార్టీని నమ్ముకుని కష్టపడుతున్న తమరిని పక్కకు నెట్టేసి ఒక వర్గానికి తాటిపర్తి చంద్రశేఖర్ పనిచేస్తున్నారన్న అభియోగంతో వారు టీడీపీలో చేరారు. టీడీపీలో తగిన గౌరవం కల్పిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు.

## జగన్‌ను గద్దె దింపి మళ్లీ చంద్రన్న ప్రభుత్వాన్ని తీసుకురావాలి: శిరీష దేవి

**- ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో 400 కుటుంబాలు చేరిక**

**రంపచోడవరం (చైతన్యరథం):** జగన్‌ను గద్దె దింపి మళ్లీ చంద్రన్న ప్రభుత్వాన్ని తీసుకురావాలని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం గంగవరం మండలం జగ్గంపాలెం, జియ్యం పాలెం గ్రామంలో మండల అధ్యక్షులు పాము అర్జున్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిని మిరియాల శిరీష దేవి ముఖ్యఅతిథిగా మొట్టమొదటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్తులతో పరిచయ వేదిక ఏర్పాటు చేశారు. అంతేకాకుండా సుమారు 400 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి ఆమె మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల్ని మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించి మళ్లీ చంద్రన్న ప్రభుత్వాన్ని తీసుకురావాలని ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తానని మీ అమూల్యమైన ఓటుని సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం పార్టీ ప్రెసిడెంట్ మరిశేట్ల వెంకటేశ్వర



రావు (బుజ్జి), సంఘం శ్రీకాంత్, మట్టా మెహర్ బాబా గౌడ్, తాతారావు, రాష్ట్ర నాయకులు షేక్ సుభాని,చవళం శివరామకృష్ణ పామర్తి వీర బాబు,జనసేన అధ్యక్షులు కుంజం సిద్ధు, మాజీ వైస్ ఎంపీపీ కోసు ముసలయ్య దొర,స్థానిక మాజీ సర్పంచ్ తుర్రం రంగబాబు, పులింగే రాజు, కోసు మధు, తంగిలవెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ చోడే సత్యనారాయణ దొర,శారపు గోపాలకృష్ణ, స్వర్ణ, యట్టం నాగు, జట్ల శ్రీను, జనసేన నాయకులు వీర గణేష్, శేఖర్,నియోజవర్గ నాయకులు దాకారపు సత్యనారాయణ, కేశవరపు చంద్రకుమార్(పండు), ముచ్చు వీర వెంకట సత్యనారాయణ (చిన్ని), రాచ శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీల ప్రాణాలు తీసిన జగన్ బీసీల ఉద్ధారకుడా?

**- ఆర్ కృష్ణయ్య బీసీల ఆత్మగౌరవాన్ని జగన్‌రెడ్డికి తాకట్టు పెట్టాడు**

**- బీసీలకు అండగా నిలిచింది, ఆదరించింది తెలుగుదేశమేనన్న వీరంకి వెంకట గురుమూర్తి**

**విజయవాడ (చైతన్యరథం):** బీసీల బతుకుల్ని జగన్ రెడ్డికి తాకట్టు పెట్టిన ఆర్.కృష్ణయ్య లాంటి ద్రోహులకు బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ధ్వజమెత్తారు. విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బీసీలను ఓట్లుగా చూసేది ఎవరో, బీసీలకు మెరుగైన జీవితం అందించేందుకు పునాదులు వేసిందెవరో రాష్ట్రంలోని ఏ బీసీని అడిగినా సమాధానం చెబుతారన్నారు. బీసీలు దశాబ్దాలుగా స్థానిక సంస్థల్లో అనుభవిస్తున్న రిజర్వేషన్లు కుదించి 16,800 మందికి పదవులు దూరం చేసిందెవరు? కార్పొరేషన్లు నిర్వీర్యం చేసి, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి బీసీల ఉపాధిని దెబ్బకొట్టిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. తోట చంద్రయ్యను నడిరోడ్డుపై పీక కోశారు, అమర్నాథ్ గౌడ్‌ని పెట్రోల్ పోసి తగులబెట్టారు, పద్మ అనే మహిళను వివస్త్రను చేసి చంపారు. ఇలా దాదాపు 300 మంది బీసీలను వైసీపీ రౌడీలు హత్యలు చేశారు. వేలాది మంది బీసీలపై



దాడులు, దౌర్జన్యాలు, తప్పుడు కేసులతో అవస్థలకు గురి చేశారు. చివరికి బీసీలు సలహాదారులుగా పనికిరారు అని అసెంబ్లీ సాక్షిగా జగన్ రెడ్డి మాట్లాడి అవమానించాడు. చిత్తూరులో బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డిపై దాడి చేశారు. గిద్దలూరులో బడుగు బలహీన వర్గానికి చెందిన వ్యక్తిని గొడ్డలితో నరికి చంపారు. గుంటూరు జిల్లా మాజీ కలెక్టర్, బూర్ల రామాంజనేయులుపై హత్యాయత్నం చేశారు. ఇదేనా బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించడం? ఇదేనా పేదలని, బలహీన వర్గాలను అక్కున చేర్చుకోవడం? అలాంటి పేదల ద్రోహికి వత్తాసు పలకడానికి ఆర్.కృష్ణయ్య సిగ్గుపడాలి. జగన్ రెడ్డి లాంటి బీసీల హంతకుడి భజన చేసే ఆర్.కృష్ణయ్యను బీసీ సమాజం ఎప్పటికీ క్షమించదు. ఇప్పటికైనా బీసీల గురించి మాట్లాడేటప్పుడు.. వెనకా ముందు చూసుకోవాలని వీరంకి వెంకట గురుమూర్తి హెచ్చరించారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

## - ఆహ్వానించిన నియోజకవర్గ టీడీపీ నేత బీసీ జనార్ధన్‌రెడ్డి



బనగానపల్లె (చైతన్యరథం): ఎన్నికల సమీస్తున్న వేళ వైసీపీని వీడి అనేక మంది టీడీపీలో చేరడం శుభప్రదమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందనడానికి ఈ చేరికలే నిదర్శమని నియోజకవర్గ టీడీపీ నేత బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం కొలిమిగుండ్ల మండలం, అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం దళితలను దారుణంగా మోసం చేసిందని, దళితలకు సరైన గుర్తింపు ఒక్క తెలుగుదేశం తోనే సాధ్యమని అన్నారు. ఈ 50 రోజులు సమిష్టిగా పని చేసి, ఈ సైకో పాలనకు అంతం పలకాలని కోరారు. బనగానపల్లె గడ్డపై పసుపు జెండా ఎగరవేద్దామని బీసీ జనార్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారి వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీస్ నాయకులు మాట్లాడుతూ... మాదిగల సంరక్షణ ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధి బీసీ జనార్ధన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. టీడీపీ గెలుపే లక్ష్యంగా తాము పనిచేస్తామని జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీలోకి ఊపందుకున్న చేరికలు

## - వైసీపీ వీడుతున్న నేతలు

చంద్రగిరి (చైతన్యరథం): రామచంద్రాపురం మండలంలోని కమ్మపల్లి, గణేశ్వరపురం పంచాయితీల్లో వైసీపీ నేతలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో నీలకంఠం చౌదరి, కె.భాస్కర్ నాయుడు, గణేశ్వరపురం కి చెందిన కె. ఓ బాబు నాయుడు, లింగమనాయుడు కండ్రిగకు చెందిన సుధాకర్ నాయుడు, సిద్దేశ్వర ఎస్టీ కాలనీ కి చెందిన 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. గత ఐదేళ్లుగా పులివర్తి నాని ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉన్నారని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని వారు స్పష్టం చేశారు. చంద్రగిరిలో నాని గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేయాలి

## - ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించిన సవితమ్మ



పెనుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పిలుపునిచ్చారు.సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలో 4 వార్డు నందు ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి , అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని మళ్లీ ముఖ్యమంత్రిగా నారాచంద్ర బాబు నాయుడు చేసుకుందామని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఇంటింటా ఎన్నికల ప్రచారకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# వైసీపీ సర్కార్ పని అయిపోయింది

## - వచ్చేది టీడీపీ ప్రభుత్వమే : కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి



డోన్ (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ పని అయిపోయిందని, 5 కోట్ల ప్రజలు ప్రభుత్వంపై కోపంగా ఉన్నారని నియోజకవర్గ టీడీపీ నేత కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం ప్యాపిలి మండలం వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమ్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీ ఓటమి తథ్యమని,జగన్ శంకరగిరి మాన్యాలకు పోవడం తథ్యమని స్పష్టం చేశారు. వైసీపీ పట్ల అన్ని వర్గాల వారు అసంతృప్తితో ఉన్నారన్నారు. రైతులు రగిలిపోతున్నారని, మహిళలు మందుబాబులు మండిపోతున్నారని తెలిపారు. ఉద్యోగులు ఉడికిపోతున్నారని, యువత రగిలిపోతున్నారని అన్నారు. సర్పంచులు సలసల కాగిపోతున్నారని, వైసీపీ నాయకులు, కార్యకర్తలు నిరాశ నిస్పృహతో ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టా సమక్షంలో వైసీపీ నుండి టీడీపీలో భారీ చేరిక



మైదుకూరు (చైతన్యరథం): మునిసిపాలిటి 2 వ వార్డు శెట్టివారిపల్లే గ్రామానికి చెందిన వైకాపా రెండవ వార్డ్ కౌన్సిలర్ పోట్లదుర్తి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కొప్పర్తి మధుసూదన్ రెడ్డి, పొలిమేర శివ శంకర్ రెడ్డి, పొలిమేర రాజగోపాల్ రెడ్డి, రవీంద్రారెడ్డి, తదితర వారి అనుచర వర్గం భారీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడమైనది. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తానని నాకోసం కష్టపడిన వారికి నేను ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ మల్లోత్ర, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, ద్వార్శల గురువి రెడ్డి, బిఎల్ శ్రీనివాసులు,బిపి సుధ, బిఎస్ శ్రీనివాసులు, ప్రొద్దుటూరు మున్నయ్య, కొండారెడ్డి, నరసింహులు,కటారి వీరన్న, శివ మోహన్ రెడ్డి, జనసెన కృష్ణమూర్తి,రామచంద్ర నాయుడు తదితర తెదేపా నేతలు,కార్య కర్తలు భారీగా పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి పెద్దఎత్తున చేరికలు

## - ఆహ్వానించిన భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ (చైతన్యరథం): అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని భూమా అఖిలప్రియ వ్యాఖ్యానించారు. బుధవారం చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి ఆమె పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్ అరాచక పాలన నచ్చకే పార్టీ వీడుతున్నారని అన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని, వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, ఉపాధి అవకాశాలు లేక యువత ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజల కష్టాలు తీరాలంటే సైకిల్ కే ఓటు వేయాలి

## - నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య పిలుపు



నందికొట్కూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రజల కష్టాలు తీరాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య అన్నారు. నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ముఖ్య అతిథిగా పాల్గొన్న గిత్త జయసూర్య సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. రాష్ట్రంలోని ప్రజలు కష్టాలు తీరాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు.

మాదిరెడ్డి తిప్పారెడ్డి, ఆధ్వర్యంలో నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామం లోని ఎస్సీ కాలనీలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుల, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



### 200మంది తెలుగుదేశంపార్టీలో చేరిక

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో 22వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వైయస్ మహమ్మద్ గౌస్ అధ్వర్యంలో పార్టీలో చేరిన 200 మంది మైనార్టీలు తెలుగుదేశంపార్టీ కండువకప్పి పార్టీలోకి వరదరాజులరెడ్డి ఆహ్వానించారు.



### నగరిలో వైసీపీ నుండి టీడీపీలో చేరిన 20 కుటుంబాలు

వడమాలపేట మండలం అప్పలాయిగుంట పంచాయితీకు చెందిన 20 కుటుంబాలు ఈరోజు వైసీపీను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరికి నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పార్టీ కండువాలు వేసి తెలుగుదేశం లోకి ఆహ్వానించారు..

# టీడీపీ గెలుపు చారిత్రక అవసరం

**– శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీమంత్రి ప్రత్తిపాటి, లావు కృష్ణదేవరాయులు**



**చిలకలూరిపేట (చైతన్యరథం):** ఈ ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి గెలుపు చారిత్రక అవసరమని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ఇరువురి ఆధ్వర్యంలో చిలకలూరిపేటలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల సన్నద్ధత సమావేశాన్ని నిర్వహించారు. గెలుపు అనివార్యమైన పరిస్థితుల్లో ప్రతిఒక్కరూ పార్టీ గెలుపు కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు చిలకలూరిపేట క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి పుల్లారావుని కలుసుకున్నారు. ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవరాయలును స్థానిక నాయకులందరికీ పరిచయం చేసిన ప్రత్తిపాటి.. ఆయన్ను శాలువాతో ఘనంగా సత్కరించారు. జనసేన, బీజేపీ నేతలను సమన్వయం చేసుకుంటూ ఇంటింటి ప్రచారంపై దృష్టి సారించాలని సమావేశంలో నిర్ణయించారు. యువతను సమీకరించి నియోజకవర్గంలోని ప్రతి ఇంటింటికెళ్లి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవశ్యకత, ఎన్నికల హామీలు, సూపర్ సిక్స్ పథకాలను వివరించాలని నేతలకు ప్రత్తిపాటి, శ్రీకృష్ణదేవరాయలు సూచించారు. యువత, మహిళలు, తటస్థులు పార్టీ పట్ల సానుకూలంగా ఉన్నారని, ప్రతిఒక్కరిని కలిసి ఓటు అభ్యర్థించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ... యువత భవిష్యత్తు, నవ్యాంధ్ర పురోగతికి తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం అవశ్యమన్నారు. బీసీ సోదరులకు చంద్రన్న బీమా ద్వారా రూ.10 లక్షలు అందజేస్తామని, పెళ్లికానుక కింద రూ.లక్ష ఇస్తామన్న పార్టీ నిర్ణయాన్ని బీసీ కాలనీల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. యువత స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేసేలా చంద్రబాబు ప్రణాళికను రూపొందించారని.. ఆదరణ పథకానికి రూ.5 వేల కోట్లు కేటాయించి పనిముట్లు అందిస్తామని పుల్లారావు వెల్లడించారు.

**గెలుపే లక్ష్యంగా కలిసి అడుగేద్దాం: ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు**

నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కోసం గెలుపే లక్ష్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పిలుపునిచ్చారు. ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తనకు వివాదాలు, ఘర్షణలు నచ్చవని అభివృద్ధి అజెండాకే తొలి ప్రాధాన్యమన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు తన మార్కు అభివృద్ధిని చేసి చూపిస్తామన్నారు. వివాదాలకు తావు లేకుండా అందరిని కలుపుకొని పోయేలా ప్రచారం వ్యూహం సిద్ధం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రతి ఓటరును కలుసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు.

**వైసీపీ నాయకుడు తెలుగుదేశం పార్టీలో చేరిక**

ఈ సందర్భంగా చిలకలూరిపేట మండలం కోమటినేనివారిపాలేనికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు నల్లూరి సాంబశివరావు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## గుంటూరు పార్లమెంట్ సెగ్మెంట్‌లో టీడీపీ జెండా ఎగురవేస్తాం



**- పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పనిచేస్తాం**

**- తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ**

**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి పిడుగురాళ్ల మాధవిని భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు తెలుగుయువత విభాగం సైనికుల్లా పనిచేసి విజయాన్ని అందిస్తామని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ వెల్లడించారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థిగా ప్రకటించబడిన పిడుగురాళ్ల (గళ్లా) మాధవిని గుంటూరు పశ్చిమ ఎన్నికల కార్యాలయం జిటి రోడ్డు నందు ప్రారంభోత్సవం సందర్భముగా రావిపాటి సాయి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో గుంటురు పశ్చిమ అభ్యర్థి విజయంతో పాటు పార్లమెంటు పరిధిలోని ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తో పాటు ఏడుగురు అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని సాయి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్,జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాసరావు,గుంటూరు పశ్చిమ తెలుగుయువత ప్రధాన కార్యదర్శులు పూసల శ్రీనివాస్,షేక్ ఇమ్రాన్, ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి కోలా మల్లికార్జునరావు, తెలుగుయువత నాయకులు చిక్కాల శివరామకృష్ణ, శేషాద్రి సాంబశివరావు, బుల్లా కుమార్ బాబు, సన్నపు ఆదిత్యరెడ్డి,కళ్యాణ్, శ్రీధర్ తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గుంటూరులో యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన

**- అధికార పార్టీపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు టీడీపీ నేతల ఫిర్యాదు**



గుంటూరు (చైతన్యరథం) : ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినా... ఎన్నికల నిబంధనలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు యథేచ్ఛగా జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, గుంటూరు మిర్చి యార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు బుధవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఫోటోలు ఇంకా కొన్ని చోట్ల కనిపిస్తూనే ఉన్నాయని, వివిధ పార్టీల హోర్డింగ్స్, పోస్టర్లు, కటౌట్లు, బ్యానర్ల తొలగింపులో వివక్ష చూపిస్తున్నారని వారు మండిపడ్డారు. వైసీపీ వారి ఎన్నికల ప్రచారానికి సంబంధించిన హోర్డింగ్స్, పోస్టర్లను సక్రమంగా తొలగించడం లేదని, అనుమతిలేకుండా ఎన్నికల ప్రచార వాహనాలు తిరుగుతూనే ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, కరెంట్ పోల్స్, ప్రభుత్వ కార్యాలయాలు తదితర ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన గోడలపై వైసీపీ రాజకీయ ప్రకటనలు తొలగించాలని, పలు వెబ్‌సైట్స్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రులు, రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించకపోవడం బాధాకరమన్నారు. "లబ్ధిదారులకు ఇకపై ఇచ్చే సర్టిఫికెట్లపై ముఖ్యమంత్రి ఫోటోలు రాకుండా చూడాలి, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రోటోకాల్ వాహనాలను యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. ప్రభుత్వ అతిథి గృహాలను కూడా దుర్వినియోగం చేస్తున్నారు. కొంతమంది పోలీసు ఉన్నతాధికారులు కూడా గత ఎన్నికల్లో ఈ జిల్లాలోనే పనిచేసి ఉన్నారు. తిరిగి ఈ ఎన్నికల్లో పనిచేయడానికి ఎన్నికల నిబంధనలకు విరుద్ధం. ప్రభుత్వ కార్యాలయాలకు, ఇతర భవనాలకు, కూర్చొనే బల్లలపైన, గోడలకు వేసిన వైసీపీ రంగులను తొలగించాలి. కొంతమంది పోలీసు, రెవెన్యూ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా సొంత జిల్లాలోనే పనిచేస్తున్నారు. అలాగే ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్న వాలంటీర్లు వైసీపీ కోసం పనిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటిపై విచారించి, ఏమాత్రం జాప్యం లేకుండా తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాం." అని టీడీపీ నేత ఏఎస్ రామకృష్ణ, మన్నవ సుబ్బారావులు డిమాండ్ చేశారు.



ముమ్మిడివరం నియోజకవర్గం తెలుగుదేశం,జనసేన, బీజేపి పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు కోరంగి పంచాయతీ చిన్న బొడ్డు వెంకటాయపాలెం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ కోసం, యువత భవిష్యత్తు కోసం, మన అందరి సంక్షేమం కోసం ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు.

## కూటమి అధికారంతోనే 'రాష్ట్రాభివృద్ధి... సంక్షేమం'

**- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : టీడీపీ - బీజేపీ - జనసేన పార్టీల కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ - బీజేపీ - జనసేన పార్టీల కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ రాజమహేంద్రవరం సిటీ ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ అన్నారు. స్థానిక 3వ డివిజన్‌లో బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, మాజీ కార్పొరేటర్ బొమ్మనమైన శ్రీనివాస్, టీడీపీ నాయకులు జక్కంపూడి అర్జున్ సంయుక్త ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి కూటమి మ్యానిఫెస్టో పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అధికారంలో ఉండగా జగన్ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. అనంతరం వారు అవినీతి ప్రభుత్వాన్ని పెకిలించి మన భవిష్యత్తును అందంగా తీర్చి దిద్దుకోవాల్సింది మనమేనని అన్నారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి వల్లే ఏపీ అభివృద్ధి చెందలేదన్నారు. గత ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుపడిరదన్నారు. జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్న సంకల్పాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన అభ్యర్థిత్వాన్ని బలపరిస్తే రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధికి... సుందరీకరణకు తేడా తెలియకుండా, ఎలాంటి ప్రణాళికలు లేకుండా ఎంపీ భరత్ రామ్ చేసిన అనాలోచిత పనులు కారణంగా ప్రజలు నష్టపోవడంతో పాటు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ కూటమి అధికారంలోకి వస్తే గోదావరి వెంటబడి టూరిజం అభివృద్ధి చేయడం, శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ - బీజేపీ - జనసేన కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, నగర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి మరుకుర్తి రవి యాదవ్, టీడీపీ నాయకులు అహ్మదుస్నీషా, అధిక సంఖ్యలో స్థానిక టీడీపీ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## పార్టీకి గుంటుపల్లి సేవలు చిరస్మరణీయం

**- విజయవాడలో నివాళులర్పించిన టీడీపీ నేతలు**

**విజయవాడ (చైతన్యరథం):** నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు ఆకస్మిక మృతి పట్ల బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, మాజీ న్యాయ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాక కార్యదర్శి వినుకొండ సుబ్రహ్మణ్యం తమ సంతాపాన్ని తెలియజేశారు. బుధవారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో గుంటుపల్లి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరంకి వెంకట గురుమూర్తి, వినుకొండ సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ... గుంటుపల్లి నాగేశ్వరరావు తన తుది శ్వాస విడిచే వరకు బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడ్డారని అన్నారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణుల కోసం పోరాటం చేస్తూ, వారి సంక్షేమానికి విశేష కృషి చేశారని అన్నారు. ఆయన మృతిని బీసీ సోదరులకు, నాయి బ్రాహ్మణ సమాజానికి తీరని లోటని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన ఆర్థికస్మిక మృతిని జీర్ణించుకోలేకపోతున్నారని, మృతి పట్ల తెలుగుదేశం పార్టీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుందని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వెల్లడించారు.



## రైతుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిన వైఎస్ జగన్

- టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా



మైలవరం (చైతన్యరథం): కమిషన్ల కక్కుర్తితో రాష్ట్రంలో ప్రాజెక్టులను జగన్‌రెడ్డి నాశనం చేశారని, టీడీపీ ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరావు మండి పడ్డారు. బుధవారం నాడు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 62 ప్రాజెక్టులను పరిగెత్తించి 23 ప్రాజెక్టులు పూర్తి చేశారన్నారు. ప్రాజెక్టుల కోసం రూ.68,293 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. జగన్‌రెడ్డి రూ.35,268 కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్టుకు నీళ్లివ్వలేదని మండిపడ్డారు. టీడీపీ నీటి పారుదల రంగంలో చేసిన పనులకు ఎన్నో అవార్డులను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ జగన్‌రెడ్డి నీటి సంఘాలు, నీరు చెట్టు, నీరు ప్రగతిని నాశనం చేశారన్నారు. తెలుగుదేశం హయంలో వేగంగా పనులు జరిగిన ప్రాజెక్టులు సైతం రివర్స్ టెండరింగ్ పేరుతో ఆపేశారు. ప్రాజెక్టులకు కనీస మరమ్మత్తులు కూడా చేయలేదు అని విమర్శించారు. ప్రాజెక్టుల నిర్వహణను గాలికి వదిలేశారు అని విమర్శలు గుప్పించారు. ఐదేళ్ల మోసపు మాటలతో కాలం వెళ్లబుచ్చారు ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం చేసిన ప్రాజెక్టులకు మీ పేర్లు పెట్టుకోవడం తప్ప మీరు ఉద్ధరించింది ఏమైనా ఉందా? మా ఐదేళ్ల హయాంలో ఏం చేశామన్నది సాగునీటి విషయాలు చరిత్ర మా దగ్గర ఉంది అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల, రైతుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిన వైయస్ జగన్మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదు అని హెచ్చరించారు.

# సైకో దిగిపోతేనే రాష్ట్రానికి మంచిరోజులు

- నెల్లూరులో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇంటింటి ప్రచారం



నెల్లూరు (చైతన్యరథం): సైకో జగన్ దిగిపోతేనే రాష్ట్రానికి మంచిరోజులు వస్తాయని, జాతీయ స్థాయిలో ఏ సర్వే చూసినా టీడీపీ గెలుపు ఖాయమని చెబుతున్నాయని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. బుధవారం 47వ డివిజన్ రాజేంద్రనగర్, మురళీకిష్ట మందిరం ప్రాంతాలల్లో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్, కలలకు రెక్కలు కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేసి వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ... మరో 53 రోజుల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే ప్రభుత్వం వస్తుందని, సైకో పోతున్నాడు.. రాష్ట్రం బాగుపడుతుందన్నారు. నిరుద్యోగ యువత జీవితాల్లో వెలుగులు నింపాల్సిన ఏపీపీఎస్సీని రాష్ట్ర ప్రభుత్వం చీకట్ల పాలుచేసిందని, తన అవినీతి దాహానికి యువతను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బలితీసుకున్నారని ధ్వజమెత్తారు. ఇంటర్ పూర్తి చేసుకున్న ఆడపిల్లలు... తమ లక్ష్యాలకు అనుగుణంగా కోర్సులు అందించేందుకు వీలుగా ఇటీవల చంద్రబాబునాయుడు కలలకు రెక్కలు అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, పేద, మధ్యతరగతి ఆడపిల్లల అభ్యున్నతి కోసం ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకం ద్వారా వృత్తి నైపుణ్య కోర్సుల కోసం తీసుకున్న రుణంపై వడ్డీని ప్రభుత్వమే భరిస్తుందని ఇప్పటికే ఈ పథకంలో చేరేందుకు రాష్ట్రంలో 20 వేల మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవడం శుభసూచికమన్నారు.

**నారాయణను గెలిపించుకుందాం...**

**నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం ..**

వచ్చే ఎన్నికల్లో నెల్లూరులో మాజీ మంత్రి పి. నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని నెల్లూరు నగరాన్ని మరింత అభ్యుద్ధి చేసుకుదామని ధర్మవరం సుబ్బారావు పిలుపునిచ్చారు. నగరంలో దోమలు నివారణ, భూగర్భ డ్రైనేజీ, సంఘం బ్యారేజ్ నుంచి సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు టీడీపీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, చెంగయ్య, అబ్దుల్ రెహమాన్, కలవకుంట భాస్కర్, సిద్ధ కళాచారి, సీమకుర్తి వెంకటేశ్వర్లు, సుధా, పద్మ , సునీత, మురళి, జశ్వంత్, జ్ఞానేంద్ర, ఈశ్వర్, సాయి కృష్ణ, బాలాజీ పాల్గొన్నారు.

## రాజకీయాలలో క్రమశిక్షణకు మారు పేరు బచ్చుల అర్జునుడు

- ప్రథమ వర్ధంతిలో నివాళులు అర్పించిన టీడీపీ నేతలు



గన్నవరం (చైతన్యరథం): నేటి రాజకీయాలలో క్రమశిక్షణకు దివంగత శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు మారుపేరని సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. బుధవారం ఉదయం మచిలీపట్నంలో దివంగత, మాజీ శాసన మండలి సభ్యులు బచ్చుల అర్జునుడు ప్రథమ వర్ధంతిని ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు బచ్చుల అర్జునుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన కుమారులు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహ కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్), బచ్చుల నాగబాబుకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... బలహీనవర్గాల నుంచి విద్యార్థికుడిగా రాజకీయాల్లోకి వచ్చిన బచ్చుల అర్జునుడు జిల్లా సహకార బ్యాంక్ ఉపాధ్యక్షునిగా, బందరు మున్సిపల్ చైర్మన్‌గా, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శిగా, జిల్లా టీడీపీ అధ్యక్షునిగా, శాసనమండలి సభ్యునిగా, జాతీయ టీడీపీ క్రమశిక్షణ సంఘం చైర్మన్‌గా విశేష సేవలు అందించారని శాసన మండలిలో ఆంధ్రప్రదేశ్ రాజధానిని మూడు ముక్కలు చేయటానికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మూడూ రాజధానుల బిల్లు పెడితే దాని అడ్డుకోటానికి మిగిలిన శాసన మండలి సుబ్యుల్ని అందరినీ సమైక్య పరచి వీరోచిత పోరాటం చేశారని, ఆయన ఇచ్చిన స్ఫూర్తితో నేటి రాజకీయాల్లో ఉన్న యువకులు క్రమశిక్షణతో, నిజాయితీతో రాజకీయాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దొంతు చిన్న, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి కొమ్మినేని బాబీ తదితరులు బచ్చులకు నివాళులు అర్పించారు.

## రామాంజనేయులుపై వైసీపీ గుండాల దాడి హేయం

- మండిపడ్డ టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్ర



పొన్నూరు (చైతన్యరథం): ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులుపై దాడి చేయటం హేయమైన చర్య అని పొన్నూరు టీడీపీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కార్యాలయములో వాలంటీర్లతో సమావేశాన్ని బట్టబయలు చేసిన టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు వాహనముపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టీడీపీ అభ్యర్థి వాహనముపై దాడి చేయటం వైసీపీ నేతల పతనానికి నిదర్శనమని, వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలు, అన్యాయాన్ని ప్రశ్నిస్తే దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. వైసీపీ నేతల కనుసన్నలలోనే పోలీసులు పని చేస్తుండటంతోనే వైసీపీ గుండాలను నియంత్రించడం లేదన్నారు.

పోలీసుల సమక్షములోనే వైసీపీ అల్లరి మూకలు గుండాల్లా దాడులకు పాల్పడుతున్నారు. వైసీపీ అభ్యర్థులు వాలంటీర్లను ఉపయోగించుకొని దొడ్డిదారిన ఎన్నికలలో గెలవాలని చూస్తున్నారని అన్నారు. వైసీపీ పార్టీ కార్యాలయాల్లో వాలంటీర్లను ప్రలోభాలకు గురి చేసి వారిని ఎన్నికలకు వాడుకుంటుంటే అధికారులు చోద్యం చూడటం దురదృష్టకరమన్నారు. వైసీపీ నేతలు అధికారాన్ని అడ్డంపెట్టుకొని ప్రవర్తిస్తే ప్రజలే రాబోవు ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ దాడిలో పాల్గొన్న వైసీపీ నేతలను తక్షణమే గుర్తించి, వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని నరేంద్ర డిమాండ్ చేశారు.

## అరాచక పాలన అంతమే లక్ష్యం

- టీడీపీ నేత మొహమ్మద్ నసీర్

గుంటూరు (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో అరాచక పాలన అంతమే లక్ష్యంగా పనిచేద్దామని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ నేత మొహమ్మద్ నసీర్ వ్యాఖ్యానించారు. బుధవారం నెహ్రూనగర్ శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జనసేన - బీజేపీ పార్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అరాచక పాలన అంతమొందించడానికి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ఏకమైయాయని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు, యువత భవిష్యత్తుని కాపోడికోటానికి సైకో ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలనీకుండా ప్రజాహితం కోసం మూడు పార్టీలు కలిశాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. జెండాలు వేరైనా ఏజెండా ఒక్కటేనని, కలిసికట్టుగా ముందుకు సాగుతామన్నారు. ఈ సైకో ప్రభుత్వాన్ని కచ్చితంగా తరిమి కొడతామని, గుంటూరు తూర్పులో టీడీపీ జెండా పాతుదామన్నారు.



## ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థిపై వైసీపీ రౌడీల దాడి అనుమానుషం

- ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వైసీపీ నేత బలసాని కిరణ్ పై చర్యలు తీసుకోవాలి
- డిమాండ్ చేసిన టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదనే నైరాశ్యంలో వైసీపీ నేతలు ఎంతకైనా బరితెగిస్తూ... రాక్షస మూకలా దాడులకు తెగబడుతున్నారు. టీడీపీ ప్రత్తిపాడు నియోజకవర్గం అభ్యర్థి రామాంజనేయులుపై వైసీపీ రౌడీల దాడి జగన్‌రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలకు నిదర్శనమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహన్ కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి బలసాని కిరణ్ వాలంటీర్లను గుంటూరు రప్పించి కానుకలు ఇచ్చి వచ్చే ఎన్నికల్లో తనకు అనుకూలంగా పనిచేయాలని కోరడం దుర్మార్గమన్నారు. ఈ విషయం తెలుసుకుని సమావేశాన్ని అడ్డుకోవడానికి వచ్చిన టీడీపీ అభ్యర్థి రామాంజనేయులపై వైసీపీ మూకల దాడి అమానుషమన్నారు. వాలంటీర్లను ఎన్నికల విధులకు, ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంచాలని ఎలక్షన్ కమిషన్ స్పష్టంగా చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిబంధనలకు పాతరేస్తుందని మండిపడ్డారు. వాలంటీర్లతో సమావేశమవ్వడమే కాకుండా తనకు అనుకూలంగా పనిచేయాలని విజ్ఞప్తి చేయడం కోడ్ ఉల్లంఘించడం కాదా? నిలదీశారు. దాడిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన రామాంజనేయులుపై వైసీపీ మూక దాడులకు తెగబడటం హేయమైన చర్య అని అన్నారు. ఏపీలో ప్రజాస్వామ్యం లేదన దానికి ఇంతకంటే ఏం నిదర్శనం కావాలి? బాబాయ్‌ని గొడ్డలి వేటుకు బలిచేసిన జగన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని వైసీపీ నేతలు, కార్యకర్తలు పేట్రేగి పోతున్నారు అని ధ్వజమెత్తారు. యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘిస్తూ అరాచకాలకు తెగబడుతున్నారని, రాష్ట్రమేమైనా మీ జాగీరా? మీరు ఏం చేసినా చెల్లుతుందనకుంటున్నారా? అని మోహనకృష్ణ ప్రశ్నించారు. వైసీపీ అభ్యర్థులకు అడ్డగోలుగా ప్రచారం చేస్తున్న వాలంటీర్లపైనా, వాలంటీర్లను రాజకీయ ప్రచారానికి, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వాడుతున్న నేతలపైన ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలన్నారు. టీడీపీ నేత రామాంజనేయులపై దాడి చేసిన వైసీపీ శ్రేణులపై పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

## ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్ : ప్రధాని మోదీ



ఢిల్లీ: దేశాభివృద్ధిలో అంకుర సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి ప్రధాని మోదీ తెలిపారు. మూడోవిడత అధికారంలోకి వచ్చాక భారత్‌ను ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఢిల్లీలోని భారత మండపంలో 'స్టార్టప్ మహాకుంభ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. "1.25 లక్షల స్టార్టప్‌లు, 110 యూనికార్న్‌లతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించింది. సరైన సమయంలో కచ్చితమైన నిర్ణయాలతో అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు రోడ్‌మ్యాప్ రూపొందించాం. దేశ యువత స్టార్టప్‌ల ద్వారా వినూత్న ఆలోచనలతో సరికొత్త ఆవిష్కరణలు చేపట్టి పెట్టుబడులను ఆకర్షించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదిగారు. దేశంలో 45 శాతం స్టార్టప్‌లను నడిపిస్తున్నది మహిళలే. మధ్యంతర బడ్జెట్‌లో పరిశోధనలు, ఆవిష్కరణల కోసం రూ.లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించడం స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం" అని ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని రాజకీయాల్లో స్టార్టప్‌లపై ఛలోక్తులు విసిరారు. "చాలా మంది స్టార్టప్‌లను ప్రారంభిస్తారు. రాజకీయాల్లో ఇవి ఎక్కువ. ప్రతిసారీ కొత్త స్టార్టప్‌లు ప్రారంభించాల్సిందే. కానీ, మీ స్టార్టప్‌లకు రాజకీయాల్లో వాటికి చాలా వ్యత్యాసం ఉంది. మీరు ప్రయోగాత్మకంగా వ్యవహరిస్తారు. ఒక ఆలోచన కార్యరూపం దాల్చకుంటే మరో ఐడియాతో ముందుకు సాగుతారు" అని మోదీ పేర్కొన్నారు.

## మళ్లీ బీజేపీలో చేరిన తమిళిసై



చెన్నై: తెలంగాణ, పుదుచ్చేరిల మాజీ గవర్నర్ తమిళి సౌందరరాజరన్ బీజేపీలో చేరారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఆధ్వర్యంలో ఆమె బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా తమిళిసైకి బీజేపీలోకి సాదర స్వాగతం పలికారు కిషన్ రెడ్డి, అన్నామలై. తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్‌గా వ్యవహరించిన తమిళిసై.. ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్న నేపథ్యంలో గవర్నర్ పదవికి రాజీనామా చేసిన ఆమె.. మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంటరయ్యారు. రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవి చేపట్టాలంటే ఏ రాజకీయ పార్టీలోనూ సభ్యత్వం కలిగి ఉండరాదు. అందుకే.. గవర్నర్ పదవికి ముందుకు ఆమె ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న తమిళిసై.. గవర్నర్ పదవికి రాజీనామా చేసి మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించారు. తన సొంత పార్టీ అయిన బీజేపీలోకే పునరాగమనం చేశారు. తమిళనాడులోని చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకుడి ఎంపీ స్థానం నుంచి తమిళిసై పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# తొలి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**- మొదటి దశలో 102 స్థానాలకు ఎన్నికలు - ఏప్రిల్ 19న 21 రాష్ట్రాల్లో పోలింగ్**

న్యూఢిల్లీ: దేశంలో సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమైంది. తొలి దశలో 102 లోక్‌సభ స్థానాలకు ఈరోజు నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తరాఖండ్ సహా 21 రాష్ట్రాల పరిధిలో 102 పార్లమెంట్ స్థానాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈశాన్య భారతంలోని ఆరు రాష్ట్రాల్లో 9 లోక్‌సభ స్థానాలతో పాటు.. తమిళనాడులోని 39 స్థానాలు, లక్షద్వీప్‌లోని ఒక లోక్‌సభ స్థానంలో మొదటి దశలో పోలింగ్ జరగనుంది. మొదటి విడతలో భాగంగా ఏప్రిల్ 19న 21 రాష్ట్రాల్లో పోలింగ్ జరగనుంది. మొత్తం 21 రాష్ట్రాల్లోని 102 స్థానాల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా.. మార్చి 27 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. బీహార్‌లో స్థానిక పండుగ దృష్ట్యా మార్చి 28 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. తొలి దశలో అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు, బీహార్‌లో నాలుగు, అస్సాంలోని నాలుగు, ఛత్తీస్ గఢ్ నుంచి ఒక లోక్‌సభ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. మధ్యప్రదేశ్‌లో ఆరు, మహారాష్ట్రలో ఐదు, మణిపూర్‌లో రెండు, మేఘాలయలో రెండు, మిజోరాంలో ఒక స్థానానికి తొలి విడతలో ఎన్నికలు జరగనున్నాయి. నాగాలాండ్‌లో ఒకటి, రాజస్థాన్‌లో 12, సిక్కింలో ఒకటి, త్రిపురలో ఒకటి, తమిళనాడులో 39, ఉత్తరప్రదేశ్‌లో 8, ఉత్తరాఖండ్‌లో 5, పశ్చిమ బెంగాల్‌లో 3, అండమాన్ నికోబార్‌లో 1, జమ్మూ కాశ్మీర్‌లో 1, లక్షద్వీప్‌లో 1 పుదుచ్చేరిలో 1 లోక్‌సభ స్థానానికి మొదటి దశలో ఎన్నికలు జరుగుతాయి.

తొలిదశలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లో 8 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ యుపిలోని సహరాన్‌పూర్, కైరానా, ముజఫర్ నగర్, బిజ్నోర్, నగీనా, మొరాదాబాద్, రాంపూర్, పిలిభిత్ స్థానాలు ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఈ ఎనిమిది స్థానాల్లో మూడు చోట్ల




బీజేపీ, మూడు చోట్ల బీఎస్పీ, రెండు స్థానాల్లో ఎస్పీ అభ్యర్థులు విజయం సాధించారు. గత ఎన్నికల్లో ఎస్పీ, బీఎస్పీ, ఆర్ఎల్‌డి పొత్తులో ఉండగా.. ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఎస్పీ కాంగ్రెస్‌తో కలిసి ఇండియా కూటమిలో ఉండగా.. ఆర్ఎల్‌డీ బీజేపీతో జట్టు కట్టింది. బీఎస్పీ ఒంటరిగానే బరిలోకి దిగుతోంది. దీంతో ఈసారి యూపీలో ఏం జరుగుతుందనేది ఆసక్తిగా మారింది. తొలి దశలో ఎనిమిది స్థానాలకు బీజేపీ తమ అభ్యర్థులను ప్రకటించగా, ఎస్పీ నాలుగు స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. బీఎస్పీ ఐదు స్థానాల్లో అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. మొదటి దశలో 8 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో 1.43 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. వీరిలో 76.23 లక్షల మంది పురుష ఓటర్లు, 67.14 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు 824 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

# డీఎంకే తొలి జాబితా విడుదల.. తూత్తూకుడి నంచే కనిమొళి పోటీ

**– సీనియర్లు టిఆర్‌బాలు, ఏ.రాజా, దయానిధి మారన్‌లకూ అవకాశం**

చెన్నై: లోక్‌సభ ఎన్నికల కోసం డీఎంకే తన తొలి జాబితాను రిలీజ్ చేసింది. సీనియర్ పార్టీ నేత కనిమొళి.. తూత్తుకుడి నియోజకవర్గం నుంచే పోటీ చేయనున్నారు. సీనియర్లు టీఆర్ బాలు, దయానిధి మారన్, ఏ రాజాలకు కూడా తొలి లిస్టులో చోటు దక్కింది. ఏప్రిల్ 19వ తేదీన తమిళనాడులో లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ జరగనున్నది. అయితే ఈసారి డీఎంకే పార్టీ కొత్తగా 11 మందికి ఛాన్సు ఇచ్చింది. డీఎంకే జనరల్ సెక్రటరీ దురై మురుగన్ కుమారుడు డీఎం కతిర్ ఆనంద్.. వెల్లోర్ నుంచి పోటీ చేయనున్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కేఎన్ నెహ్రూ కుమారుడు అరుణ్ నెహ్రూ.. పెరంబలూర్ నుంచి పోటీ చేస్తారు.

ఎమ్మెల్యే కే పొన్ముడి కుమారు గౌతమ్ సింగమణి.. కల్లాకుర్చి స్థానం నుంచి తప్పించారు. ధర్మపురి నుంచి డీఎన్వీ సెంథిల్‌కుమార్ స్థానంలో ఏ మణి పోటీ చేయను న్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 21 స్థానాల నుంచి డీఎంకే పోటీ చేస్తోంది. చెన్నైలోని మూడు నియోజకవర్గాల్లోనూ పాత అభ్యర్థులే పోటీలో ఉన్నారు. చెన్నై సెంట్రల్ నుంచి దయానిధ మారన్, చెన్నై సౌత్ నుంచి తమిళాచి తంగపాండియన్, చెన్నై నార్త్ నుంచి



కళానిధి వీరస్వామి పోటీ చేస్తున్నారు. నీలగిరీస్ నియోజకవర్గం నుంచి మాజీ కేంద్ర మంత్రి ఏ రాజా పోటీ చేయ నున్నారు. కోయంబత్తూర్ స్థానం నుంచి గణపతి రాజ్‌కుమార్ పోటీలో ఉన్నారు. సేలం నుంచి టీఎం సెల్వగణపతి, ఈరోడ్ నుంచి కేఈ ప్రకాశ్ పోటీ చేయనున్నారు. డీఎంకే తన జాబితాలో దాదాపు 50 శాతం మంది కొత్త అభ్యర్థులకు అవకాశం ఇచ్చింది. ముగ్గురు మహిళలకు ఛాన్సు ఇచ్చారు.

## ఈసారి స్వంతత్ర్య అభ్యర్ధిగా పోటీ చేయనున్న వరుణ్ గాంధీ

లక్నో: బీజేపీ నేత, ఎంపీ వరుణ్ గాంధీ ఈ సారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన బీజేపీ టికెట్‌పై ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అయితే, గత కొంతకాలంగా పార్టీ విధానాలపై తీవ్ర విమర్శలు చేస్తూ వస్తున్న వరుణ్ గాంధీకి ఈసారి ఎన్నికల్లో బీజేపీ టికెట్ ఇచ్చే అవకాశం లేదని టాక్ నడుస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ టికెట్ నిరాకరిస్తే వరుణ్ గాంధీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు బుధవారం తెలిపాయి. పిలిభిత్ స్థానానికి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను ఆయన ప్రతినిధులు ఢిల్లీ నుంచి యూపీకి ఇప్పటికే తీసుకొచ్చారని తెలిపాయి.

కాగా, ఉత్తరప్రదేశ్ నుంచి బీజేపీ ఎంపీగా ఉన్న వరుణ్ గాంధీ.. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాలపై పలు సందర్భాల్లో తన అసమ్మతి గళాన్ని వినిపిస్తూ వచ్చారు. కీలక అంశాల్లో పార్టీ నిర్ణయాలపైనే బహిరంగ విమర్శలు గుప్పి



స్తుంటారు. కొంతకాలంగా తన లోక్‌సభ నియోజకవర్గమైన పిలిభిత్‌లో క్రియాశీలకంగా ఉంటున్న ఆయన.. పార్టీ కార్యక్రమాలకు మాత్రం దూరంగా ఉంటూ వస్తున్నారు. అదే సమయంలో కాంగ్రెస్‌కు ప్రతికూలంగా మాట్లాడుతున్నారు. దీంతో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారంటూ ఊహాగానాలు కూడా వెలువడ్డాయి.

## నిందితులను జైల్లోనే ఉంచేందుకు వరుస ఛార్జీషీట్లా?

**- ఈడీ తీరుపై సుప్రీంకోర్టు అసహనం**



న్యూఢిల్లీ: మనీ లాండరింగ్ కేసుల్లో విచారణకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అనుసరిస్తోన్న తీరుపై భారత సర్వోన్నత న్యాయస్థానం విచారం వ్యక్తం చేసింది. నిందితులకు డీఫాల్ట్ బెయిల్ నిరాకరించేందుకు వరుసగా అనుబంధ ఛార్జ్‌షీట్లు దాఖలు చేయడాన్ని ప్రశ్నించింది. విచారణ లేకుండా నిందితులను నిరవధికంగా జైల్లోనే ఉంచే ఈ పద్ధతి న్యాయస్థానాన్ని ఇబ్బందికి గురిచేస్తోందని పేర్కొంది. "విచారణ పూర్తయ్యేంతవరకు నిందితులను అరెస్టు చేయకూడదనేది డీఫాల్ట్ బెయిల్ ముఖ్య ఉద్దేశం. దర్యాప్తు పూర్తయ్యేవరకు విచారణ చేయొద్దని మీరు చెప్పలేరు. అరెస్టు కూడా చేయడానికి వీలులేదు. అనుబంధ ఛార్జిషీట్లు దాఖలు చేస్తూ... విచారణ లేకుండా నిందితులను నిరవధికంగా జైల్లోనే ఉంచలేరు" అని ఈడీ తరపున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం సూచించింది. ఈ కేసులో ఓ వ్యక్తి 18 నెలలపాటు జైల్లోనే ఉన్నాడని, ఇది తమనెంతో ఇబ్బందికి గురిచేస్తోందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. నిందితుడిని అరెస్టు చేసినప్పుడే విచారణ మొదలు కావాలని స్పష్టం చేసింది. అయితే, సుప్రీంకోర్టు ఇలాంటి అభిప్రాయాన్ని గతంలోనూ వ్యక్తంచేసింది. దర్యాప్తు పూర్తిచేయకుండా, నిందితుడికి డీఫాల్ట్ బెయిల్ నిరాకరించే ఉద్దేశంతో వరుస ఛార్జిషీట్‌లు దాఖలు చేయడాన్ని తప్పుపట్టింది. ఇదిలాఉంటే, సీఆర్‌పీసీ ప్రకారం, నిర్దేశించిన గడువులోగా అధికారులు దర్యాప్తు పూర్తి చేయకపోయినా, లేదా తుది ఛార్జిషీటు దాఖలు చేయని పక్షంలో అరెస్టైన వ్యక్తి డీఫాల్ట్ బెయిల్ పొందేందుకు అర్హుడు.

# అత్యంత సంతోషకరమైన దేశంగా ఫిన్లాండ్

## వరుసగా ఏడోసారీ మొదటి స్థానం - 126వ స్థానంలో భారత్ - మనకన్నా మెరుగ్గా నేపాల్, పాకిస్తాన్, మయన్మార్

న్యూయార్క్: ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశాల్లో ఫిన్లాండ్ మరోసారి అగ్రభాగాన నిలిచింది. ఏడు దఫాలుగా అదే స్థానంలో కొనసాగుతుండడం విశేషం. 'అంతర్జాతీయ ఆనంద దినోత్సవ'మైన బుధవారం (మార్చి 20న) యూఎన్ ఆధారిత సంస్థ తాజా ర్యాంకులను విడుదల చేసింది. ప్రపంచంలోని 149కి పైగా దేశాల ప్రజల మనోభావాలను తెలుసుకుని దీన్ని రూపొందించారు. సంతోష సూచీల్లో నార్డిక్ దేశాలైన ఫిన్లాండ్(1), డెన్మార్క్(2), ఐస్‌లాండ్(3) వరుసగా తొలి మూడు ర్యాంకులను దక్కించుకున్నాయి. ఈ జాబితాలో భారత్ 126వ స్థానంలో నిలిచింది. చైనా (60), నేపాల్ (93), పాకిస్థాన్ (108), మయన్మార్(118) దేశాలు ఈ విషయంలో మనకన్నా మెరుగైన స్థితిలో ఉన్నాయని నివేదిక పేర్కొంది. తాలిబన్ల పాలనలోకి వెళ్లిన తర్వాత తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న అఫ్ఘానిస్థాన్ ఈ జాబితాలో అట్టడుగున నిలిచింది. ఆత్మ సంతృప్తి, తలసరి జీడీపీ, సామాజిక మద్దతు, జీవన కాలం, స్వేచ్ఛ, దాతృత్వం, అవినీతి వంటి అంశాల ఆధారంగా ఈ జాబితాను రూపొందిస్తారు. దాదాపు దశాబ్దకాలంలో అమెరికా, జర్మనీ మొదటిసారిగా తొలి 20 స్థానాల నుంచి ఈ ఏడాది కిందకు దిగజారాయి. కోస్టారికా, కువైట్ తొలిసారి టాప్-20లోకి చేరాయి. వరుసగా 12, 18 స్థానాలు దక్కించుకున్నాయి. తొలి పది దేశాల్లో పెద్ద దేశమేదీ లేదని



నివేదిక తెలిపింది. తొలి పదింటిలో 1.5 కోట్ల కంటే ఎక్కువ జనాభా కలిగినవి నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా మాత్రమే. టాప్-20లో కెనడా, యూకే మాత్రమే మూడు కోట్ల కంటే అధిక జనాభా ఉన్న దేశాలు. 2006-10 నుంచి అఫ్ఘానిస్థాన్, లెబనాన్, జోర్డాన్ ప్రజలు సంతోషాన్ని గణనీయంగా కోల్పోయినట్లు నివేదిక తెలిపింది. సెర్బియా, బల్గేరియా, లాత్వియా వంటి దేశాల్లో పరిస్థితి గణనీయంగా మెరుగుపడింది. ఆ పెద్ద వారితో పోలిస్తే తక్కువ వయసు వారే ఆనందంగా ఉన్నట్లు ఈ ఏడాది నివేదిక పేర్కొంది.

అయితే, ప్రపంచవ్యాప్తంగా ఇది ఒకేరకంగా లేదని తెలిపింది. ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో 30 ఏళ్ల కంటే తక్కువ వయసున్న వారిలో సంతోషం గణనీయంగా తగ్గింది. అక్కడి పెద్దలే ఆనందంగా ఉనాటు తేలింది. మధ్య, తూర్పు ఐరోపాలో మాత్రం అన్ని వయసులవారిలో సంతోషం పెరిగినట్లు వెల్లడించింది. పశ్చిమ ఐరోపాలో అందరూ ఒకేరకమైన ఆనంద స్థాయిలను అనుభవిస్తున్నట్లు తేలింది. ఈ సంతోషకర స్థాయిలో అసమానత ఒక్క ఐరోపా మినహా ప్రపంచవ్యాప్తంగా పెరిగిందని... ఇది ఆందోళన కలిగించే విషయమని నివేదిక అభిప్రాయపడింది. ఫిన్లాండ్ ప్రజలు ఆనందంగా ఉండడానికి ప్రకృతితో దగ్గరి సంబంధం, ఆరోగ్యకరమైన వర్క్-లైఫ్ బ్యాలెన్స్ కారణమని యూనివర్సిటీ ఆఫ్ హెల్సింకీ పరిశోధకురాలు జెన్నిఫర్ డీ పావోలా తెలిపారు. 'జీవితంలో విజయం' అనే అంశంపై అక్కడి ప్రజలకు మెరుగైన అవగాహన ఉందని పేర్కొన్నారు. అమెరికా వంటి దేశాల్లో ఆర్థిక ఎదుగుదలను జీవితంలో విజయానికి ముడిపెడతారని... ఫిన్లాండ్‌లో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటాయని వివరించారు. ప్రభుత్వ వ్యవస్థలపై విశ్వాసం, చాలా తక్కువ స్థాయిలో అవినీతి, ఉచిత ఆరోగ్య సంరక్షణ, విద్య కూడా వారి సంతోషకరమైన జీవితానికి మరికొన్ని కారణాలుగా పేర్కొన్నారు.

# అధికారంలోకి వస్తే ప్రిన్స్ హ్యారీపై చర్యలు: ట్రంప్



వాషింగ్టన్: తాను అధికారంలోకి వస్తే బ్రిటన్ రాజకుటుంబానికి చెందిన ప్రిన్స్ హ్యారీపై అవసరమైతే తగిన చర్యలు తీసుకొంటానని రిపబ్లికన్ అభ్యర్థిత్వ రేసులో ఉన్న ట్రంప్ పేర్కొన్నారు. ఓ ఇంటర్వ్యూలో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా వీసా పొందే సమయంలో సదరు దరఖాస్తుదారుకి గతంలో మాదక ద్రవ్యాలు వినియోగించిన చరిత్ర ఉంటే వెల్లడించాలి. ఆ సమాచారం ఆధారంగానే వీసా ఇచ్చేది లేనిది నిర్ణయించే అవకాశం ఉంటుంది. ఎవరైనా ఈ విషయంలో తప్పుడు సమాచారం ఇస్తే... వారికి భారీగా జరిమానా విధించడం లేదా తిరిగి వెనక్కి పంపే అధికారం అమెరికాకు ఉంటుంది. ప్రిన్స్ హ్యారీ 2020 నుంచి అమెరికాలోని కాలిఫోర్నియాలో నివాసం ఉంటున్నాడు. అతడు స్పేర్ అనే పుస్తకం రాశాడు. గతంలో మాదక ద్రవ్యాలు వాడినట్లు దానిలో పేర్కొన్నాడు. ఈ అంశంపై హెరిటేజ్ ఫౌండేషన్ అనే సంస్థ అతడి ఇమ్మిగ్రేషన్ రికార్డులు చూపించాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ ప్రిన్స్ హ్యారీ వీసా దరఖాస్తును కోర్టులో ఇవ్వాలని పేర్కొన్నారు. తాజాగా ఈ అంశం వివాదాస్పదంగా మారింది. బ్రిటన్‌కు చెందిన జీబీ న్యూస్ అనే సంస్థ ఈ అంశాన్ని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వద్ద ప్రస్తావిస్తూ... ఒక వేళ మీరు ఎన్నికల్లో గెలిస్తే ప్రిన్స్‌కి ఏమైన ప్రత్యేక రక్షణ లభిస్తుందా... అని అడిగారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ... "అతడికి అసలు డ్రగ్స్ వ్యవహారంతో సంబంధం ఉందో లేదో చూడాలి. అతడు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే తగిన చర్యలు తీసుకొంటాం" అని పేర్కొన్నారు. కచ్చితంగా ఆ చర్యలు ఏమిటనేది మాత్రం వెల్లడించలేదు. అతడిని అమెరికా నుంచి వెనక్కి పంపించే విషయాన్ని స్పష్టంగా చెప్పలేదు. మేఘన్ మార్కెల్‌ను 2018లో ప్రిన్స్ హ్యారీ పెళ్లి చేసుకొన్నారు. ఆ తర్వాత రాచరికపుహోదాను వదులుకొని ఈ జంట అమెరికాకు వెళ్లిపోయింది. ఆ తర్వాత చాలా అరుదుగా మాత్రమే బ్రిటన్‌కు వెళ్లేవారు. వీరి పిల్లలను మాత్రం రాజకుటుంబ వారసులుగా బకింగ్‌హామ్ ప్యాలెస్ గుర్తించింది.

# చంద్రుడి చీకటి భాగంలోకి చైనా ఉపగ్రహం



బీజింగ్: చంద్రుడిలోని చీకటి భాగంలోకి చైనా ఉపగ్రహాన్ని ప్రయోగించింది. దీనికి సంబంధించి లాంగ్ మార్చ్ 8 రాకెట్‌పై క్యూకియావ్-2అనే 1.2 టన్నుల శాటిలైట్‌ను హైనాన్ ప్రావిన్స్ నుంచి బుధవారం ఉదయం లాంచ్ చేసింది. భవిష్యత్తులో చైనా చంద్రుడిపై చేసే ప్రయోగాలకు సంబంధించిన సమాచారాన్ని భూమిపైకి పంపేందుకు దీనిని వాడనున్నారు. సాధారణంగా చంద్రుడిపై మనకు కనిపించే భాగం నుంచి భూమిపైకి డేటా పంపడం సులువు. కానీ, అవతలి భాగం నుంచి కమ్యూనికేషన్లను నెలకొల్పడం అసాధ్యం. తాజాగా ప్రయోగించిన క్యూకియావ్-2 చంద్రుడి చుట్టూ తిరుగుతూ మేలో ప్రయోగించనున్న ఛాంగి-6 మిషన్ నుంచి సంకేతాలను భూమిపైకి ప్రసారం చేయాల్సి ఉంటుంది. చాంగి ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి ఆవలివైపు ఉన్న మట్టి ఇతర ఖనిజాలను చైనా సేకరించనుంది. 2026లో ప్రయోగించాలనే లక్ష్యంతో పెట్టుకొన్న చాంగి-7, 2028లోని చాంగి-8కి కూడా ఈ ఉపగ్రహం సహకరించనుంది. అంతేకాదు... చంద్రుడిపైకి తలపెట్టిన మానవ యాత్రలకు, ఇతర గ్రహాలపై కార్యకలాపాల నిర్వహణలోనూ కమ్యూనికేషన్స్‌ను చైనా దీని నుంచే జరపనుంది. క్యూకియావ్ జీవిత కాలం 8 సంవత్సరాలు. తాజా ప్రయోగంలోనే టియాండు-1,2 అనే మినీ ఉపగ్రహాలను కూడా పంపింది. ఇవి కమ్యూనికేషన్ నెట్‌వర్క్ సమూహాన్ని ఏర్పాటు సాధ్యాసాధ్యాలను వీటి ద్వారా పరీక్షించనుంది. చంద్రుడి దక్షిణ ధ్రువంలో నిర్మించ తలపెట్టిన పరిశోధనశాలకు ఇవి నేవిగేషన్, రిమోట్‌సెన్సింగ్, కమ్యూనికేషన్ సేవలు అందిస్తాయి.

# చైనాలో ఘోర బస్సు ప్రమాదం..

## - 14 మంది మృతి



షాంగ్సీ: చైనాలో ఘోర బస్సు ప్రమాదం సంభవించింది. ఉత్తర చైనాలోని షాంగ్సీ ప్రావిన్స్‌లో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఎక్స్‌ప్రెస్‌వే టన్నెల్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పది మందికి పైగా మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. స్థానిక మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. హుబేయ్ ఎక్స్‌ప్రెస్‌వేపై మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో (స్థానిక కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటు చేసుకుంది. సుమారు 51 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు టన్నెల్ ఇంటీరియర్ వాల్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో 14 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సుమారు 37 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# రష్యాలో కూలిన గోల్డ్‌మైన్..

## చిక్కుకున్న 13 మంది కార్మికులు

మాస్కో: రష్యాలో ప్రమాదం చోటు చేసుకుంది. తూర్పు సైబీరియాలోని అముర్ ప్రాంతంలో గల జైస్కి జిల్లాలోని పయనీర్ మైన్ మంగళవారం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో 13 మంది కార్మికులు అందులో చిక్కుకుపోయినట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. అయితే 15 మంది వరకూ కార్మికులు భూగర్భంలో ఉండొచ్చని ప్రాంతీయ ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. వారంతా దాదాపు 410 అడుగుల లోతున చిక్కుకు పోయినట్లు తెలిపింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది. కాగా, రష్యాలో అతిపెద్ద గోల్డ్ మైనింగ్ కార్యకలాపాల్లో పయనీర్ మైన్ ఒకటి అని రాయిటర్స్ నివేదించింది. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# అమెరికాలో హైదరాబాద్ విద్యార్థి కిడ్నాప్

## డబ్బులివ్వకుంటే కిడ్నీ అమ్మేస్తామని బెదిరింపులు




క్లీవ్‌ల్యాండ్: అగ్రరాజ్యం అమెరికాలో మరో తెలుగు విద్యార్థి అదృశ్యమయ్యాడు. హైదరాబాద్‌కు చెందిన అబ్దుల్ మహమ్మద్ అనే 25 ఏళ్ల విద్యార్థి గత రెండు వారాలుగా కనిపించకుండా పోయాడు. అయితే, అబ్దుల్‌ను కిడ్నాప్ చేశామంటూ గుర్తు తెలియని వ్యక్తులు హైదరాబాద్‌లోని విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్ చేశారు. 1,200 డాలర్లు ఇస్తే అబ్దుల్‌ను సురక్షితంగా విడిచిపెడతామని బెదిరించారు. హైదరాబాద్‌కు చెందిన అబ్దుల్ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ క్లీవ్‌ల్యాండ్ యూనివర్సిటీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో మాస్టర్స్ డిగ్రీ చదువుతున్నాడు. అయితే, అతడు మార్చి 7వ తేదీ నుంచి కనిపించకుండా పోయాడు. దీంతో అమెరికాలోని అబ్దుల్ బంధువులు మార్చి 8న క్లీవ్‌ల్యాండ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విద్యార్థి కోసం లుకౌట్ నోటీసులు జారీ చేశారు. అబ్దుల్‌ను గుర్తించడంలో సహాయం కోరుతూ అతడి కుటుంబం మార్చి 18న చికాగోలోని భారత కాన్సులేట్‌ను కూడా ఆశ్రయించారు. ఇంతలోనే హైదరాబాద్‌లో ఉన్న అబ్దుల్ తండ్రి అహ్మద్ సలీమ్‌కు గుర్తుతెలియని నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తాము అబ్దుల్‌ను కిడ్నాప్ చేశామని, అతన్ని విడిచిపెట్టాలంటే 1,200 డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే అబ్దుల్ కిడ్నీ అమ్మేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. క్లీవ్‌ల్యాండ్ పోలీసులు సైతం అబ్దుల్ అదృశ్యంపై దర్యాప్తు చేస్తున్నారు.

# గ్వాదర్ పోర్ట్‌పై తీవ్రవాద దాడి.. 8 మంది హతం

బలూచిస్థాన్‌లోని గ్వాదర్ పోర్టుపై బుధవారం తీవ్రవాదుల దాడి జరిగింది. 8 మంది ముష్కరులను పోలీసులు, భద్రతా బలగాలు హతమార్చారు. చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపెక్)లో భాగమైన పాకిస్థాన్లోని గ్వాదర్ పోర్టుపై దాడి జరిగింది. సాయుధులైన బలూచ్ తీవ్రవాదులు గ్వాదర్ పోర్ట్ అథారిటీ కాంప్లెక్స్‌లోకి చొచ్చుకెళ్లి కాల్పులు జరిపారు. వెంటనే పోలీసులు, భద్రతా సంఘటనా స్థలికి చేరుకున్నాయి. దీంతో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.

గ్వాదర్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కెప్టెన్ (రిటైర్డ్) జోహైబ్ మొహ్సిన్ పాకిస్తాన్ మీడియా హౌస్ డాన్.కామ్‌తో మాట్లాడుతూ సాయుధ దాడి చేసినవారు మరణించారని తెలిపారు. దాడి పరిస్థితి గురించి కాల్పులు పూర్తిగా ఆగిపోయాయని చెప్పారు. మక్రాన్ డివిజన్ కమిషనర్ సయీద్ అహ్మద్ ఉమ్రానీ దాడిని ధృవీకరించారు. దాడి చేసినవారు గ్వాదర్ పోర్ట్ కాంప్లెక్స్‌లోకి ప్రవేశించారని చెప్పారు. ఈ దాడికి పెద్ద ఎత్తున భద్రతా బలగాలు ప్రతిస్పందించాయని, దాడి చేసిన వారు కాంపౌండ్‌లోకి ప్రవేశించేందుకు చేసిన ప్రయత్నాన్ని విఫలం చేశారని సోర్సెస్ తెలిపింది. ఆపరేషన్ జరుగుతుండగా స్థానిక పోలీసులు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ)కి చెందిన మజీద్ బ్రిగేడ్ ఈ దాడికి బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించింది. నవంబర్‌లో గ్వాదర్‌లో భద్రతా దళాలకు చెందిన రెండు వాహనాలపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 14 మంది పాక్ ఆర్మీ సైనికులు మరణించారు.


మేనిఫెస్టో తనకి బైబిల్ అని సొల్లు కబుర్లు చెప్పిన జగన్
TEAM YELLOW
చెప్పింది
చేసింది
TEAM YELLOW
DAYS
53
#ByeByeJagan
30 లక్షల
ఇళ్ల నిర్మాణం
పూర్తి కానీ
ఇళ్ల నిర్మాణం